ప్రజాశక్తి

గురువారం 21 ఆగస్టు 2025

8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

అత్యాధునిక హంగులతో తిరుపతి రైల్వే స్టేషన్

- రూ.300 కోట్లతో పునర్నిర్మాణం
- తుది దశకు చేరుకున్న పనులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

ఎయిర్ పోర్ట్‌ను తలపించేలా తిరుపతి రైల్వేస్టేషన్‌ను సుందరీకరణ చేస్తున్నారు. రూ.300కోట్ల రూపాయల వ్యయంతో శరవేయంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. 2022 డిసెంబర్‌లో ప్రారంభమైన ఈ పనులు తుది దశకు చేరుకుంది.. త్వరలోనే ప్రారంభం కానుంది.

రూ.300 కోట్లతో కేంద్ర ప్రభుత్వం దీని పునర్నిర్మాణ పనులను చేపట్టింది. 2022లో ఈ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి కావచ్చని అంచనా వేస్తున్నారు. పునర్నిర్మాణంలో భాగంగా స్టేషన్‌లో రెండు ప్రధాన భవనాలు నిర్మిస్తున్నారు. ఒకటి ఉత్తర వైపున, మరొకటి దక్షిణ వైపున బేస్‌మెంట్ పార్కింగ్‌తో రూపుదిద్దుకుంటోన్నాయి. ప్రయాణికుల రద్దీని మెరుగుపరచడానికి, అనేక లిఫ్టులు, ఎస్కలేటర్లను ఏర్పాటు చేస్తున్నారు. అన్ని ప్లాట్ ఫారమ్‌లను రెండు విశాలమైన ఎయిర్ కాన్‌కోర్స్‌ల ద్వారా అనుసంధానిస్తున్నారు. దక్షిణ వైపున కొత్తగా రోడ్డు సదుపాయాన్ని కల్పిస్తోన్నారు. ఇది ట్రాఫిక్ నియంత్రణకు తోడ్పడుతుంది. అంతర్జాతీయ స్థాయిలో, ఎయిర్ పోర్ట్ ను తలదన్నేలా ఈ స్టేషన్ రూపుదిద్దుకుంటోంది.

ఈ స్టేషన్‌లో వెయిటింగ్ హాళ్లు, లాంజ్‌లు, షాపులు, మెరుగైన సౌకర్యాలతో కూడిన ఆధునిక వసతులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. కొత్త స్టేషన్ భవనం డిజైన్ తిరుమల ఆలయ గోపురాల నిర్మాణ శైలిని ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం ఈ స్టేషన్ పునర్నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. తాజాగా దక్షిణ మధ్యరైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ఈ నిర్మాణ పనులను పరిశీలించారు. గుంతకల్ డివిజినల్ రైల్వే మేనేజర్‌తో కలిసి తిరుపతి రైల్వేస్టేషన్ పనులను

2లో

తిరుపతి వేదికగా అమరావతి ఛాంపియన్‌షిప్

ఈనెల 24, 25, 26వ తేదీల్లో రాష్ట్రస్థాయి పోటీలు : శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో: తిరుపతిలో ఈనెల 24, 25, 26వ తేదీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా అమరావతి ఛాంపియన్ షిప్- 2025 పేరుతో రాష్ట్రస్థాయి క్రీడాపోటీలను నిర్వహిస్తున్నామని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 29న జరగనున్న నేషనల్ స్పోర్ట్స్ డేలో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలకు తిరుపతి ఆతిధ్యమిస్తుందని తెలియజేశారు. జిల్లాస్థాయి, జోనల్ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు చేరుకున్నారని వివరించారు. రాష్ట్రస్థాయిలో హాకీ, బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, ఖోఖో, కబడ్డీ, బాక్సింగ్, వెయిట్‌లిఫ్టింగ్, అథ్లెటిక్స్, ఆర్చరీ పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ పోటీల్లో 2వేల మంది క్రీడాకారులు పాల్గొంటున్నట్లు తెలిపారు. క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, క్రీడాశాఖ ఉన్నతాధికారులు హాజరవనున్నట్లు పేర్కొన్నారు. 29వ తేదీన విశాఖపట్టణంలో జరిగే నేషనల్ స్పోర్ట్స్ డేకు సీఎం చంద్రబాబునాయుడు ముఖ్య అతిధిగా విచ్చేస్తారని, రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విజేతలకు సీఎం చేతులు మీదుగా నగదు ప్రోత్సాహకాలు, పతకాలు అందజేస్తామని స్పష్టం చేశారు.

కుప్పం ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

కుప్పం ఏరియా ఆసుపత్రి వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం ఏరియా ఆసుపత్రిని చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ బుధవారం తనిఖీ చేశారు. సీఎం చంద్రబాబు ఇటీవల కుప్పం ఏరియా ఆసుపత్రిలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించిన టాటా నెర్వ్ సెంటర్ పనితీరును కలెక్టర్ పరిశీలించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా ఏరియా ఆసుపత్రిలో ఏ విధమైన వైద్య సేవలు అందుతున్నాయని ఆరా తీశారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టాటా నెర్వ్ సెంటర్ కు సంబంధించిన అప్డేట్స్ ఎప్పటికప్పుడు తనకి ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో గంగాదేవి, సూపర్డెంట్ ,విజయకుమారి,ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

29న కుప్పంకు సీఎం రాక

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో : ఈనెల 29వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పంకు రానున్నారు. రెండు రోజుల పర్యటన భాగంగా 29వ తేదీ శుక్రవారం రాత్రి బెంగళూరు విమానాశ్రయంకి చేరుకోనున్నారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన కారులో శాంతిపురం మండలంలోని తన నివాసం వద్దకు చేరుకుంటారు. ఆ రాత్రి అక్కడే బస చేసి 30వ తేదీ శనివారం ప్రభుత్వ పింఛన్ల కార్యక్రమంలో పాల్గొంటారు. కుప్పం, శాంతిపురం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

(మొదటి పేజీ తరువాయి)

అత్యాధునిక హంగులతో

తిరుపతి రైల్వేస్టేషన్

క్షేత్రస్థాయిలో సమీక్షించారు. పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం రెండు దశల్లో అభివృద్ధి పనులు పూర్తవుతున్నాయని ఈ సందర్భంగా అధికారులు ఆయనకు వివరించారు. మొదటి దశలో 3 అంతస్తులు, రెండవ దశలో 10 అంతస్తులు నిర్మించనున్నారు. 20 లిఫ్టులు, 22 ఎస్కలేటర్లను నెలకొల్పనున్నట్లు వివరించారు. అభివృద్ధి పనుల్లో భాగంగా అన్ని ప్లాట్‌ఫామ్‌ల విస్తరణను చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉత్తరం వైపున 10,800 చదరపు మీటర్ల అంతస్తు విస్తీర్ణంలో మూడు అంతస్తుల భవన నిర్మాణ పనులను జీఎం పరిశీలించారు. ఇక్కడ రిజర్వేషన్ కార్యాలయం, రిటైరింగ్ గదులు, రైల్వే కార్యాలయాలు ఉంటాయి. దక్షిణం వైపున, బేస్మెంట్ వద్ద పార్కింగ్ కోసం 9,261 చదరపు మీటర్ల స్థలన్ని కేటాయించారు. ఇక్కడ 200 ఫోర్ వీలర్లు, 300 టూ వీలర్లను ఒకేసారి పార్క్ చేయవచ్చు. ఇక్కడ కూడా 14,621 చదరపు మీటర్ల అంతస్తు విస్తీర్ణంలో జీ౦3 అంతస్తులు ఉంటాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో రెండు వైపులా ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు, టికెట్ కౌంటర్లు ఉంటాయి. సంవత్సరానికి ఆరు నుంచి ఎనిమిది కోట్ల మంది ప్రయాణికులు ఈ స్టేషన్ ను వినియోగించుకుంటారని అధికారులు అంచనా వేశారు.

పింఛన్ కోల్పోయిన వికలాంగులకు

సదరం క్యాంపులో రీ వెరిఫికేషన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: వినికిడి లోపం ఉండి పింఛన్ కొల్పోయిన వారు చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సదరం క్యాంపులో రీ వెరిఫికేషన్‌కు హాజరు కావాలని దివ్యాంగుల సంఘం నాయకులు టి.లోకనాథం కోరారు. బుధవారం వినికిడిలోపం ఉన్న అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయాలంటూ డిజీఓ డాక్టర్ ఉషశ్రీకి వినతి చేశారు. జిల్లాలోని వినికిడి లోపం పింఛన్ పొందుతూ వెరిఫికేషన్‌లో కొల్పోయిన వారు ప్రభుత్వం నిర్వహిస్తున్న రీ వెరిఫికేషన్‌లో అర్హత ఉన్నట్లు రుజురు చేసుకోవాలన్నారు.

ఐటిఐలో ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐల్లో మూడో దఫా ప్రవేశాల కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు చిత్తూరు పారిశ్రామిక శిక్షణ కేంద్రం ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 21 నుండీ 26 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ప్రభుత్వ, ప్రయివేటు ఐటిఐలో ప్రవేశం కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. వివరాల కోసం 7799679351 ఫోన్‌నెంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

నేడు ఎస్టీ గ్రామాల్లో ప్రత్యేక ఆరోగ్య క్యాంపులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జాయింట్ కలెక్టర్ డాక్టర్ విద్యాధరి, జిల్లా ఇంచార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్టి జనాభా గల 10 మండలాల వైద్యాధికారులతో జూన్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. 21వ తేదీ గురువారం 10 మండలాలలో ఎంఆర్ఓ, ఎంపీడీవో, డాక్టర్లు ఎస్టి జనాభా గల అన్ని గ్రామాలలో ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ కోసం సచివాలయం, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య మందిరం వద్ద ప్రత్యేక ఆరోగ్య క్యాంప్ ఉదయం 9 నుంచి సాయంకాలం ఐదు గంటల వరకు నిర్వహించాలన్నారు. కిష్టతరమైన శస్త్ర చికిత్సల కేసులను ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా చికిత్స అందిస్తారని తెలిపారు. కావున చిత్తూరు, విజయపురం, పెనుమూరు, నింద్ర, కార్వేటినగరం, యాదమరి, గంగవరం, రాయల్ పేట,, పెద్ద ఉప్పరపల్లి, శాంతిపురం 10 మండలాల వారు ఆర్డిఓ సమన్వయంతో ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని జెసి తెలిపారు.

99.81 శాతం ఆల్‌బెండోజోల్ మాత్రలు పంపిణీ

ప్రజాశక్తి - చిత్తూరుఅర్బన్: గురువారం నాటికి ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలలలో 12వ తేదీ స్కల్‌కు రానీ పిల్లలకు ఆల్ బెండోజోల్ మాత్రలు వేసి పూర్తి చేశామని ఇంచార్జ్ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, ఆర్‌బిఎస్‌కే నోడల్ అధికారి డాక్టర్ గిరి తెలిపారు. మొత్తం 3,62, 534 పిల్లలకు గాను 3,61, 848 పిల్లలకు ఆల్‌బెండోజోల్ మాత్రలు అందించి జిల్లాలో 99.81 శాతం పూర్తి చేశామని తెలిపారు.

పుణ్యక్షేత్రంలో శునక డాన్‌లు

- గ్రూపులుగా వీధుల్లో విహారం
- బెంబేలెత్తిపోతున్న ప్రజలు
- పెరుగుతున్న కుక్క కాట్లు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు

శ్రీకాళహస్తి వీధుల్లో గుంపు గుంపులుగా సంచరిస్తున్న వీధి కుక్కలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీకాళహస్తి పట్టణం కాస్త శునకాల ఉత్పత్తి కేంద్రంగా మారుతోంది. ఏ వీధిలో చూసినా శునక సమూహాలే దర్శనమిస్తున్నాయి. ఒక్కో సమూహానికి ఒక్కో శునకం డాన్‌గా వ్యవహరిస్తూ మరో సమూహంపై దాడులు చేస్తూ పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఈ క్రమంలో కనపడిన వారి పిక్కలు కొరికేసి ఆస్పత్రి పాలుచేస్తున్నాయి.. వీటిలో మంచి కుక్కలేవో..? పిచ్చికుక్కలేవో..? తెలియక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఎందుకైనా మంచిదని ఆసుపత్రులకెళ్ళి ర్యాబీస్ రాకుండా సూదులు పొడిపించుకుంటున్నారు.

శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి రోజుకు సగటున 20 నుంచి 30 మందికి పైనే కుక్కకాటు బాధితులొస్తున్నారంటే శునక సమూహాల నోటి లాఘవం ఏ పాటిదో ఇట్టే అర్థమవుతోంది. కుక్కల దాడిలో తీవ్ర గాయాలపాలై అపస్మారక స్థితికి చేరుకున్నవారు కూడా ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ముఖ్యంగా పట్టణంలోని జయరామారావు వీధి, కొండమిట్ట, ఎన్టీఆర్ నగర్, పూసల వీధి, సినిమా వీధి, ఎల్ఐసి కాలనీ, ఈదులగుంట, కైలాసగిరి కాలనీ, శ్రీరామ్ నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో వీధి శునకాలు స్వైర విహారం చేస్తున్నాయి. మున్సిపల్ అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో ప్రజలు భయాందోళనల మధ్య కాలం వెళ్ళదీస్తున్నారు.

నివారణా చర్యలు శూన్యం

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కాలం పూర్తి కావస్తోంది. ఇప్పటి వరకు మున్సిపాల్టీలో కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టక పోవడంతో అవి ఇంతింతై వటుడింతై అన్నట్లు వేల సంఖ్యలో తమ సంతానాన్ని అభివద్ధి చేసుకున్నాయి. కుక్కలే కాదు కోతులు, పందుల నివారణలో సైతం ఇదే నిర్లక్ష్య ధోరణి ఉండటంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. వీధి కుక్కలు, పందులు, కోతుల నుంచి ప్రజలకు ముప్పు పొంచి ఉన్నప్పుడు క్రమం తప్పకుండా వాటి నివారణా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అదే విషయాన్ని నేషనల్ హెల్త్ మిషన్ స్పష్టం చేస్తోంది. అందుకోసం మున్సిపాల్టీల్లో, గ్రామాల్లో నిధులు కేటాయించుకోవాల్సి ఉంటుంది. అయితే ఆ దిశగా ఈ నాలుగేళ్లలో అధికారులు చర్యలు చేపట్టిన దాఖలాలెక్కడా కనిపించడం లేదు. సాధారణంగా ఒక్క కుక్క ఎనిమిది నెలల కాలంలోనే క్రాసింగ్‌కు సంతానోత్పత్తిని పెంచుకునే సామర్థ్యం కలిగి ఉంటుందని వెటర్నరీ అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన ఒక ఆడ కుక్క ఏడాదికి రెండు ఈతల ద్వారా 20 నుంచి 30 పిల్లలకు జన్మనిచ్చే అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు క్రమం తప్పకుండా కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేయించాల్సి ఉంటుంది. ముఖ్యంగా వేసవికి ముందు ఈ కార్యక్రమాన్ని చేపడితే సత్ఫలితాలనిస్తాయని అధికారులు చెబుతున్నారు.

శ్రీకాళహస్తి మున్సిపాల్టీలో అరకొరగా వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారే తప్ప పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టని పరిస్థితి. శ్రీకాళహస్తి మున్సిపాలిటీలో ఏటా కుక్కలు, పందులు, కోతులు పట్టేందుకు సుమారు రూ.20లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే చెబుతున్న లెక్కలకు నివారణా చర్యలకు పొంతన లేకుండా పోతోంది.

వైసిపి ప్రభుత్వ హయాంలో 2023లో శ్రీకాళహస్తి మున్సిపాల్టీలో 700 కుక్కలను పట్టి రేణిగుంట సమీపంలో ఉన్న అనిమల్ కేర్ ల్యాండ్ అనే ప్రైవేటు కంపెనీలో వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేయించినట్లు అధికారులు చెబుతున్నారు. అందు కోసం రూ.5 లక్షలు ఖర్చు చేశారు. పట్టణంలో ప్రస్తుతం నాలుగు వేలకు పైగానే వీధి కుక్కలు ఉన్నట్లు సమాచారం. అయితే వాటి నివారణకు ఇప్పటి వరకు నిధులు కేటాయించకపోవడం బాధాకరం. మున్సిపాలిటీలో నిధులు లేకపోవడం మూలానే కేటాయింపులు జరగలేదన్న విమర్శ ఉంది. అర్బన్ హెల్త్ కేంద్రాల్లో కుక్క కాటుకు వినియోగించే ఇంజక్షన్ల కొరత ఉంచడంతో ఎక్కువమంది ఏరియా ఆసుపత్రికి వస్తున్నారు. శ్రీకాళహస్తి పట్టణంతో పాటు గ్రామాల నుంచి సైతం ఏరియా ఆసుపత్రికి సగటున 30 కుక్కకాటు కేసులు నమోదవుతున్నట్లు వైద్యులు చెబుతున్నారు. ఇటీవల కాలంలో కుక్కల దాడిలో ఎంతోమంది చిన్నారులు మృతి చెందిన సంఘటనలు రాష్ట్రంలో జరిగాయి. వారం రోజుల కిందట తొట్టంబేడు మండలంలోని లింగమ నాయుడు పల్లిలో కుక్కలు 26 పొట్టేలను దాడి చేసి చంపాయి. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కకాటుకు అమాయక ప్రజలు బలికాకుండా సత్వరమే నివారణా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ వివరణ కోరే ప్రయత్నం చేయగా ఆయన స్పందించలేదు.

బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన టీటీడీ ఈవో

ప్రజాశక్తి- తిరుమల: సెప్టంబర్ 24 నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు తిరుమలలో నిర్వహించనున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో చేస్తున్న ఏర్పాట్లను టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, టీటీడీ సీవీఎస్వో మురళీకృష్ణలతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్యాలరీల్లో భక్తులు ఇబ్బంది పడకుండా వాహనసేవలను వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని ఈవో అధికారులను ఆదేశించారు. సెప్టంబర్ మొదటి వారంలోపు ఇంజినీరింగ్ పనులు పూర్తి చేయాలని చెప్పారు. అనంతరం ఈవో మీడియాతో సెప్టంబర్ 24వ తేదీ ధ్వజారోహణం రోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారని తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో భద్రతా చర్యలపై క్షేత్రస్థాయిలో చర్చించడం జరిగిందన్నారు. మాడ వీధుల్లో అదనపు మరుగుదొడ్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పారిశుధ్యం కోసం అదనపు సిబ్బంది నియమించనున్నట్లు తెలిపారు. గ్యాలరీల్లో ఉన్న ప్రతి భక్తుడికి అన్న ప్రసాదాలు అందేలా ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ఏడాది గరుడవాహన సేవకు 3 లక్షలకు పైగా భక్తులు విచ్చేశారని, అందుకనుగుణంగా ఈ ఏడాది అదనపు ట్రిప్పులు తిప్పేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించామన్నారు. తిరుమలలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ముందస్తుగా పార్కింగ్ ప్రణాళికలు రూపొందించి తిరుపతిలో కూడా పార్కింగ్‌లు ఏర్పాటు చేసి ఆర్టీసీ బస్సుల్లో తిరుమలకు వచ్చేలా చర్యలు చేపట్టామని తెలియజేశారు. కార్యక్రమంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, డిప్యూటీ ఈవో లోకనాథం, అడిషనల్ ఎస్పీ రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు అందుబాటులోకి స్వామివారి పుష్కరిణి

ప్రజాశక్తి- తిరుమల: శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఒక నెల ముందుగా నిర్వహించే స్వామివారి పుష్కరిణి మరమ్మతు పనులు పూర్తయి కొత్త హంగులతో తీర్చిదిద్దబడిన స్వామి పుష్కరిణి బుధవారం నుండి భక్తులకు అందుబాటులోకి వచ్చింది. కాగా ఈ మరమ్మతు పనులు టీటీడీ జూలై 20 తేదిన ప్రారంభించిన విషయం విధితమే. ఇందులో భాగంగా స్వామి పుష్కరిణిలోని పాత నీటిని తొలగించి, నీటి అడుగ భాగంలో పేరుకున్న ఇసుకను, పాచిని తొలగించడానికి వాటర్‌వర్క్స్ విభాగంలోని దాదాపు 100 మంది కార్మికులు రేయింబవళ్లు కష్టపడి స్వామి పుష్కరిణి శుద్ధి కార్యక్రమాన్ని పూర్తి చేశారు. అంతేకాకుండా స్వామి పుష్కరిణి మెట్లకు ఆకర్షణీయమైన రంగులు అద్దకంతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాదాపు కోటి లీటర్ల నీటితో స్వామి పుష్కరిణి నింపి మరమ్మతు పనులు పూర్తి చేశారు. అయితే స్వామి పుష్కరిణి మరమ్మతు పనుల నేపథ్యంలో ప్రతిరోజూ నిర్వహించే పష్కరిణి హారతిని టీటీడీ నిలిపివేసింది. అదే విధంగా భక్తులను కూడా ఒక నెల రోజులపాటు స్వామి పుష్కరిణిలోనికి అనుమతించలేదు. బుధవారం నుండి భక్తులను పుష్కరిణీలో అనుమతించారు.

హంద్రీనీవా పనులను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి- కుప్పం: కుప్పం నియోజకవర్గంలోని చివరి చెరువు అయిన పరమ సముద్రం చెరువులో హంద్రీనీవా పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. బుధవారం కుప్పం నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పరమ సముద్రం చెరువు వద్ద జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హంద్రీ–నీవా జలాలతో కుప్పం నియోజకవర్గంలోని 430 చెరువులు నింపనున్నారు. ఈ నేపథ్యంలో చెరువుల సామర్థ్యం, చెక్ డ్యాంలను బాగు చేయడం, నీటినిల్వలో ఎలాంటి లోపాలు ఉండకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇంజనీర్లు ఆదేశించారు. త్వరలో ముఖ్యమంత్రి పర్యటన ఉంటుందని తెలిపారు. పరమ సముద్రం చెరువులో బహిరంగ సభ, జలహారతి, పైలాన్ ఆవిష్కరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. సంబంధిత ఇంజనీర్లు అందరూ జాగ్రత్తగా మీ విధులు నిర్వహించాలని ఆదేశించారు కార్యక్రమంలో ఎన్టీఆర్ తెలుగు గంగా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్ ఎమ్ ఎల్ ఎన్ వరప్రసాద్, హెచ్ఎన్ఎస్ఎస్ ఈ విటల్ ప్రసాద్, కుప్పం హెచ్ఎన్ఎస్ఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే గోవర్ధన గిరిధర రావు, రిత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక,
ఉద్యోగుల అభిమాన పత్రిక
ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా
రాస్తూ, ప్రజల పక్షాన నిలిచి
నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా పాఠకులకు,
సిబ్బందికి, విలేకరులకు
హృదయపూర్వక శుభాకాంక్షలు

కె.రవి, యం.ఇ.ఓ
సత్యవేడు మండలం

కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు

ప్రజాశక్తి -సోమల (సదుం): మండల కేంద్రమైన సదుం ఇందిరమ్మ కాలనీకి చెందిన ఎన్ వెంకట్రమయ్య కుమార్తె ఎన్ శ్రావణి (23) ఈనెల 19వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట నుండి కనిపించడం లేదని బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్ఐ షేక్షావల్లి తెలిపారు. చుట్టుపక్కల వారిని విచారించి వెతికినా తన కుమార్తె కనిపించడం లేదని తెలిపారన్నారు.

ఖాదర్ బాష కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - యాదమరి: యాదమరి మండలం, బుడితిరెడ్డిపల్లికి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త ఖాదర్‌బాష కుటుంబాన్ని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ బుధవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్య బారినపడి ఖాదర్ బాషా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే ఖాదర్ బాష కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదమరి మండల అధ్యక్షులు మూర్తి యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రెడ్డి, చిత్తూరు పార్లమెంటు తెలుగు యువత అధికార ప్రతినిధి అమరనాథ నాయుడు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతో ఎంతో మేలు: శ్రీధర్ యాదవ్

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు ఎంతో మేలు అని జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ అన్నారు. బుధవారం జిడి నెల్లూరు మండలం నెల్లేపల్లి పంచాయతీ అప్పిరెడ్డి కండ్రిగలో రచ్చబండ నిర్వహించారు. కూటమి ప్రభుత్వానికి ఎప్పుడు రుణపడి ఉంటామని మహిళలు తెలిపారు. అనంతరం జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎంతో మేలు చేకూరుతోందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కృషితో పరిశ్రమల హబ్‌గా రూపొందుతోందని హర్షం వ్యక్తం చేశారు.

అనుమతులు తప్పనిసరి: సీఐ

ప్రజాశక్తి -కార్వేటినగరం: వీధుల్లో వినాయక ప్రతిమలు ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని కార్వేటినగరం సిఐ హనుమంతప్ప అన్నారు. ఈ నెల 27న నిర్వహించే వినాయక చవితి వేడుకలను పురస్కరించుకుని బుధవారం సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తగు సూచనలు, సలహాలు అందించారు.

రామకుప్పం : వినాయక చవితి సందర్భంగా కుప్పం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో గణేష్ విగ్రహ మంటపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కుప్పం డి ఎస్ పి పార్థసారథి ప్రకటనలో పేర్కొన్నారు. లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పెద్దపంజాణి:మండలంలో గ్రామాల్లో నెలకొల్పే వినాయకుని మండపాలకు స్థానిక పోలీస్ స్టేషన్లో అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ ధనంజయ రెడ్డి మండల ప్రజలను కోరారు. ఉత్సవ కమిటీ వారు స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించి అనుమతులు తీసుకోవాలని, ఇటీవల గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును ఆయన పరిశీలించాలని ఆయన సూచించారు.

చెరువుల పరిశీలన

ప్రజాశక్తి-పలమనేరు:

పలమనేరు పురపాలక సంఘం పరిధిలోని పెద్ద చెరువు, బొమ్మి దొడ్డి చెరువు పరివాహక ప్రాంతాలను జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్ కుమార్ బుధవారం పరిశీలించారు. ఈ పరివాహక ప్రాంతాలు ఆక్రమణలకు గురి కాకుండా తగు చర్యలు తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్‌ను, మండల రెవెన్యూ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

ఎర్రచందనం పట్టివేత

యర్రావారిపాలెం: భాకరాపేట అటవీక్షేత్రా ధికారి ఎన్ వెంకటరమణకు అందిన రహస్య సమాచారం మేరకు మండలంలోని ఉస్తికాయలుపెంట గ్రామ పరిసర ప్రాంతాల్లో బోడెవాండ్లపల్లి మీదుగా వాహనంలో ఎర్రచందనం అక్రమంగా తరలిస్తుండగా తన సిబ్బందితో అప్రమత్తమై నిఘా వేశామని తెలిపారు. బోడెవాండ్లపల్లి క్రాస్ రోడ్డు మార్గంలో వాహనాలను తనిఖీలు నిర్వహించగా బుధవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో వాహనాలను వదిలేసి గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు పరారయ్యారు. చుట్టుపక్కల వెతకగా చీకటిగా ఉండడంతో నిందితులు పారిపోయారని తెలిపారు. స్మగ్లర్ల కోసం ముమ్మరంగా గాలిస్తున్నామని తెలిపారు. పట్టుబడ్డ వాహనాలను పరిశీలించగా 15 ఎర్రచందనం దుంగలు వున్నాయని వాటిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. బరువు 394 కేజీలు ఉండగా వాటి విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. ఈ దాడిలో ఎఫ్ఎస్ఓ మునిస్వామి నాయక్, ఎఫ్‌బిఓలు, రాజేష్ కుమార్, సదాశివయ్య, డ్రైవర్లు శంకర్, రోహిత్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

ఏజెంట్లను నియమించుకోవాలి

డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: ప్రతి ఒక పోలింగ్ బూత్‌కి వేర్వేరు రాజకీయ పార్టీ నుంచి ఏజెంట్లను నియమించుకోవాలని డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ పిలుపునిచ్చారు. తహశీల్దారు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, అధికారులతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ఏజెంట్లను నియమించుకుని వారి వివరాలను అధికారులకు అందించాలని కోరారు. పోలింగ్ కేంద్రాల నిర్వహణలో ఏదైనా సమస్యలు ఉంటే తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దా రులు శ్రీనివాసులు, లోకనాథం పెద్ది , బాబు, ఎన్నికల డీటీ మహేశ్వరి, వివిధ పార్టీ లో నేతలు స్వామి దాస్ , దేవసుందరం, సుధాకర్, గోవర్ధన్ రెడ్డి, వెంకట రెడ్డి, వెంకటేష్, మణి, మురుగేష్, హరిబాబు పాల్గొన్నారు.

చెరువు తూముకు గండి

సకాలంలో పూడ్చిన రైతులు


గండి పడిన ప్రదేశాన్ని పూడ్చిన రైతులు

ప్రజాశక్తి -సోమల: సోమల మండలం 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీలోని సిద్దేగాని చెరువుకు మంగళవారం రాత్రి తూము వద్ద గండిపడడంతో గుర్తించిన రైతులు అప్రమత్తమై ట్రాక్టర్ల ద్వారా గండి పడ్డ చోట మట్టిని తోలి నీరు వృథాగా పోకుండా గండి పూడ్చివేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు సిద్దేగాని చెరువు దాదాపు 75 శాతం నీటితో నిండిపోయింది. పూర్తి స్థాయిలో చెరువు నిండితే మూడు తూములు ఒక మరవ వద్ద నీరు బయటకు వెళ్లే అవకాశం ఉంది. అయితే ఒక తూము వద్ద గండి పడటంతో రైతులు జెసిబి ట్రాక్టర్లు ఉపయోగించి మట్టితోలి గండి పడ్డ చోట నీరు వృథాగా పోకుండా అడ్డుకట్ట వేశారు. కాగా చెరువు పూర్తిస్థాయిలో నిండి మరవలు పోతే చెరువు కింద 350 ఎకరాలలో రైతుల పంట పొలాలు సాగయ్యే అవకాశం వుంది. 81 చిన్న ఉప్పరపల్లి పొదల కుంటపల్లి కొర్లకుంట వారి పల్లి పంచాయతీల పరిధిలోని రైతులు ఈ చెరువు ద్వారా వచ్చే సాగు నీరుతో పంటలు పండించు కుంటారు. పంచాయతీ పరిధిలోని భోయన చెరువు కూడా కట్ట ప్రమాద కరంగా ఉందని రైతులు అంటున్నారు. మాజీ ఎంపిటిసి రమేష్ నాయుడు ప్రజాశక్తితో మాట్లాడుతూ సిద్దే గాని చెరువు తూము వద్ద గండిపడ్డ విషయాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులకు తెలిపామని పంచాయతీ పరిధిలోని చెరువులు అభివృద్ధికి నోచకోక పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఇరిగేషన్ శాఖ రైతుల బాధలను చెరువుల దీనస్థితిని పరిశీలించి మరమ్మతులు చేయించాలన్నారు.

కూలీల సంఖ్య పెంచాలి: డ్వామా పీడీ


రికార్డులు పరిశీలిస్తున్న డ్వామా పీడీ రవికుమార్

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి: ఉపాధి పనుల్లో కూలీల సంఖ్యను పెంచాలని మండల ఉపాధి హామీ సిబ్బందిని డ్వామా పీడీ ఏ రవికుమార్ బుధవారం ఆదేశించారు. మండలంలో వచ్చిన ఫిర్యాదులు, ప్రజల నుంచి వెల్లువెత్తిన ఆరోపణల నేపథ్యంలో సిబ్బందిని నేరుగా ప్రశ్నించిన పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తర్వాత ఉపాధి హామీ సిబ్బందిపై, ఏపీఓ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ల పని తీరుపై రికార్డులు తనిఖీ చేసి లోపాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.మండల ప్రజలకు న్యాయం చేయాలని, కూలీల సంఖ్య తప్పనిసరిగా పెంచాలన్నారు. అర్హులకే పని ఇవ్వాలని, ప్రతి పని స్థలంలో మాస్టర్ ఉండాలని ఆదేశించారు. ప్రజల జీవనోపాధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా అమలయ్యేలా క్షేత్ర స్థాయిలో నిరంతరం పర్య వేక్షించాలని సిబ్బంది ని ఆదేశించారు. పాడి ఆవులు పెంచే చిన్న సన్న రైతులకు ఆవులు షెడ్ నిర్మాణం, మామిడి తోటలు, కూరగాయల పంటల కోసం చెక్ బందీలు, (కాంపోండ్లు) ప్రభుత్వ రాయితీతో మంజూరు చేస్తామని తెలిపారు. పట్టాదారు పాసుబుక్, పంట నమూనా, జాబ్ కార్డ్ కలిగిన వారికి ఈ సదుపాయాలు అందుతాయని స్పష్టం చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ :

స్థానిక ప్రసాద్ ట్రేడర్స్ ముందు గుర్తు తెలియని మృతదేహాన్ని కనుగొన్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ తిరుపతయ్య కథనం మేరకు గూడూరు సివిసి పార్క్ వద్ద ప్రసాదు ట్రేడర్స్ ముందు 45 నుండి 50 ఏళ్ల వయసు కలిగిన పురుషుడి మృతదేహాన్ని గుర్తించామని పేర్కొన్నారు. మృతుడుకి అనాథ అని, కొంతకాలంగా పట్టణం లో చిత్తు కాగితాలు, ఖాళీ వాటర్ బాటిల్స్ ఏరుకొని ఇనుప సామాను అంగళ్లలో వేసి వచ్చిన డబ్బుతో మద్యం తాగుతూ ఎక్కడపడితే అక్కడ పడుకొని నిద్ర పోయేవాడని విచారణలో తేలిందన్నారు. అతని ఆచూకీ తెలిసిన వారు గూడూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 9490413803, ఎస్ఐ నెంబర్ 9440796 342 కు తెలపాలని సూచించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎర్రచందనం స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తూ పట్టుబడిన ముగ్గురు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు శిక్షతో పాటుగా రూ.6లక్షల చొప్పున జరిమానా విధిస్తూ ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహమూర్తి బుధవారం తీర్పు ఇచ్చినట్లు టాస్క్ ఫోర్స్ వర్గాలు తెలిపాయి. క్రైమ్ నెంబరు 72/2017 కేసులో ఈ నిందితులు తిరుపతి జిల్లా నాగపట్ల ఈస్ట్ బీట్ చామల రేంజ్ పరిధిలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తూ అరెస్టయ్యారన్నారు. వీరు తమిళనాడు తిరువన్నామలై జిల్లాకు చెందిన పి మురుగన్, ఎస్ సురేష్, ఎం చిన్నదయ్యన్‌లపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారన్నారు.

In The Court of the Addl. Senior Civil Judge: Tirupati
I.A.No. 126/2024
O.S.No.474/2009
K.Lakshmi & another ...Petitioners
V/s
K.Gurappa Naidu & Others
...Respondents
NOTICE TO RESPONDENTS No.1 & 2
R1) K.Gurappa Naidu s/o Nagama Naidu, Cherlopalli Village & Post Tirupati Rural mandal, Tirupati (Dist)
R2) N.Sreeramulu S/o Siddaiah, D.No.2-37, Peruru Villege and post, Tirupati Rural Mandal, Tirupati Dist.,
పై కనిన Final Decree Petitoner 1, 2 ప్రతివాదులకు నోటీసు నిమిత్తం తేది. 12.09.2025న ఉదయం 10.30 గం॥లకు పై కనిన 1, 2 ప్రతివాదులు పై కనిన కోర్టులో హాజరై సమాధానం చెప్పుకోవలసినదిగా కోర్టువారు వాయిదా వేసియున్నారు. రాని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది. 12.09.2025
N.SRINIVASA RAO
ADVOCATE, TIRUPATI

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
A R B NO. 801 of 2024.
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED.,
Represented by its Divisional Legal Officer, **KARIMNAGAR,** Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar.
...Disputant
VERSUS
Rallamadugu Sudhakara & Others
2. Siddha Chalapathi S/o. Krishnaya Age: 51years, Occ: Driver, APSRTC Palamadugu, R/o. H.No. 4-52/1, Indira Nagar, Pileru, Chittoor.
3. Palla Rama Krishna S/o. Venkataramaiah Age: 54years, Occ: Driver, APSRTC Pileru, R/o. Vill: Aravandlapalli, Venkatarama Raju Puram, Chittoor.
... Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on **28-08-2025** for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR

ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవం

ప్రజాశక్తి - రొంపిచర్ల: దోమల నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల వైద్యాధికారులు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్ బుధవారం ర్యాలీ నిర్వహించారు. దోమల వల్ల వ్యాపిస్తున్న విష జ్వరాల నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య వైద్యాధికారి రాజేశ్వరి, అమ్మాజ్జీ సిహెచ్ఓ, పంకజ సూపర్‌వైజర్, ఎంఎల్‌హెచ్‌పిలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రొంపిచర్లలో

తవణంపల్లి: మండల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ జ్ఞాన శేఖర్, రాజమణి ఆధ్వర్యంలో తవణంపల్లె పిహెచ్‌సి సిబ్బంది తవణం పల్లె పుర వీధుల్లో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. దోమల నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌ఎన్ జీవకళ, ఆరోగ్య పర్యవేక్షకులు గోపి, రెడ్డమ్మ, నిర్మలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లి: డాక్టరు పద్మావతి ఆధ్వర్యంలో తీర్థం పిహెచ్‌సి పరిధిలోని శెట్టిపల్లి, లక్కనపల్లి గ్రామాలలో దోమల నివారణ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ హెచ్ఈఓ కాంతమ్మ, డాక్టర్ పద్మావతి పీహెచ్ఎం శమంతక ఎంఎల్‌హెచ్ బిపి సావిత్రి, ఏఎన్ఎం యాస్మిన్, ఆశ వర్కర్లు వైద్యులు పాల్గొన్నారు.

చిత్తూరు అర్బన్ : ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇన్‌ఛార్జి కమిషనర్ వెంకటరామిరెడ్డి,

తవణంపల్లిలో

ఎంహెచ్‌ఓ డా.పి.లోకేష్ లతో కలిసి అవగాహనా ర్యాలీ, దోమల నియంత్రణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌వో డాపి లోకేష్, డీఎంఓ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: ప్రపంచ దోమల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం యాదమరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు లక్ష్మీపతి, సెల్వరాణి, హెల్త్ అసిస్టెంట్ సురేంద్ర నాథ్ రెడ్డి, ఎం ఎల్ హెచ్ పి లు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం: ఎస్ఐ

ప్రజాశక్తి - సోమల: పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు సైబర్ నేరాలు, బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్ఐ శివశంకర్ అన్నారు. మండలంలోని నంజంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చట్టాలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు లైసెన్స్ లేకుండా వాహనాలను నడపకూడదని, మైనర్లు వాహనాలు నడిపినా, ప్రమాదాలకు కారణమైనా కేసులు నమోదు చేసి కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని హెచ్చరించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా వుండాలని సూచించారు. ఎవరైనా విక్రయిస్తున్నట్లు సమాచారం వస్తే తమకు తెలపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కుసుమాంబ, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం

ప్రజాశక్తి -గంగవరం: గంగవరం ఉప ఆరోగ్య కేంద్రంలో ప్రధాన వైద్యులు డాక్టర్ జె శ్రీనివాసులు ఆధ్వర్యంలో నులిపురుగుల నివారణ దినోత్సవ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పరిధిలోని తొమ్మిది సచివాలయాల్లో వున్న 13,862 మంది పిల్లల్లో ఈనెల 12వ తేదీ 13,325 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశామనీ మిగిలిన 537 మందికి బుధవారం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

ఉపాధ్యాయులకు ఎంఈవో ఆదేశం

ప్రజాశక్తి-సోమల: ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సమయ పాలన పాటిస్తూ విధినిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని తనిఖీల సమయంలో రికార్డులు అప్ టు డేట్ కలిగి ఉండాలని ఎంఈఓ విజయకుమారి ఆదేశించారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయ సమీపంలోని సమావేశపు మందిరంలో మండల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెస్‌మెంట్ పరీక్షలను నిర్వహించిన అనంతరం రికార్డులను విద్యార్థుల మార్కులను పొందు పరచాలని, మధ్యాహ్న భోజనం పాఠశాల పరిసరాలు మౌలిక వసతులు అన్ని విద్యార్థులకు సౌకర్యంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శివరత్న, సిఆర్‌సి హెచ్‌ఎం లు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం పేటూరు పంచాయతీ యానాది కాలనీలో గురువారం ఉదయం 9 గంటల నుండి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తహశీల్దారు మధుసూదన్, ఎంపీడీవో నారాయణ తెలిపారు. అటవీ ప్రాంతంలోని యానాది కాలనీ లోని 12 కుటుంబాల సమస్యల పరిష్కారంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.

రైతులకు గ్రామసభ

ప్రజాశక్తి -తవణంపల్లి: పల్లెచెరువు, దిగువమఘం రైతు సేవ కేంద్రాలలో గుజ్జు పరిశ్రమకు మామిడి కాయలు తోలిన రైతుల జాబితా పరిశీలన నిమిత్తం గ్రామ సభ నిర్వహించారు. రైతుల జాబితాను చదివి వినిపించారు. ఏవైనా పొరబాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని కాటా, బ్యాంకు పేరు, బ్యాంకు ఖాతా నెంబర్, ఐఎఫ్ఎస్‌సి సంఖ్య ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేవో సరిచూసుకోవాలన్నారు. ఏవైనా తప్పులు వుంటే సరిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లెచెరువు సర్పంచ్ లావణ్య, దిగువమఘం సర్పంచ్ గోపి, వ్యవసాయ శాఖ అధికారి జీ ప్రవీణ్ పాల్గొన్నారు.

యాదమరి: అర్హులైన ప్రతి రైతుకీ సబ్సిడీ అందుతుందని యాదమరి వ్యవసాయ అధికారి దీప తెలిపారు. మండలంలో బుధవారం మామిడి సేకరణ –సోషల్ ఆడిట్ ప్రదర్శన, గ్రామ సభలు విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పార్థసారథి, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విజయపురం: మండలంలోని కోసల నగరం జ్యూస్ ప్యాక్టరీలకు తోతాపురి మామిడి సరఫరా చేసిన రైతుల జాబితాను మండలం లోని కోసలనగరంలో బుధవారం ఏవో రజినీకుమారి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో చరణ్, ఏఈవోలు, సచివాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

న్యాయం చేయండి..

ప్రజాశక్తి-సోమల: తమకు జీవనాధారమైన పింఛన్లు తొలగించారని, వాటిని తిరిగి పునరుద్ధరించి న్యాయం చేయాలని కోరుతూ నెల్లిమంద పంచాయతీకి చెందిన పింఛన్లు రద్దయిన లబ్ధిదారులు ఎంపీడీవో నారాయణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో 50 శాతం వైకల్యం ఉన్నట్లు ధృవపత్రాలు

ఎంపిడివోకు వినతిపత్రం అందిస్తున్న బాధిత వికలాంగులు

రద్దయిన పింఛనుదారుల వినతి

ఉన్నా తమ పింఛన్లు రద్దు చేశారని ఇప్పుడు 40 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువపత్రాలను ఇస్తున్నారని తమకు న్యాయం చేసి మళ్లీ పింఛన్లు అందేలా చూడాలని కోరారు. అర్జీ దారుల వివరాలు విన్న ఎంపీడీవో నారాయణ మాట్లాడుతూ సచివాలయాలలో ఇచ్చే ధ్రువపత్రాలను, నోటీసులను, గతంలో ఇచ్చిన వైకల్యం సర్టిఫికెట్లను జిరాక్స్ చేసి సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల వద్ద వైకల్యాన్ని ధ్రువీకరించుకుని తిరిగి సచివాలయాల పరిధిలోని వెల్ఫేర్ అసిస్టెంట్లకు అందిస్తే వారు ఎంపీడీవో కార్యాలయానికి అందించి ప్రత్యేక లాగిన్ లో అప్‌లోడ్ చేసే అవకాశం ఉందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ సూచనలు గుర్తించి వారి సచివాలయాలలో అప్లికేషన్‌లు అందించాలని సూచించారు.

బంగారుపాళ్యం: తమకు వస్తున్న పింఛన్లు రద్దయ్యాయని తమకు న్యాయం చేయా లని కోరుతూ మండ లంలోని తంబు గాని పల్లి నుండి గోపి, మనోజ్ తగువారి పల్లి నుండి ప్రభాకర్‌రెడ్డి గొల్లపల్లి నుండి ఈశ్వర్ తమ వికలాంగుల ధ్రువపత్రాల కాపీలు ఎంపీడీవో మహేష్‌కు అందించారు. సదరన్ సర్టిఫికెట్లు 90 శాతం అంగవైకల్యంగా నిర్ధారించి ప్రభుత్వం 15వేలు రూపాయలు అందిస్తోందని ప్రస్తుతం పింఛన్లు రద్దు చేసే క్రమంలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి 40 శాతం కంటే తక్కువ వున్నట్లు నమోదు చేశారని దీంతో ప్రభుత్వ పింఛన్లు వచ్చే అవకాశాలు కోల్పోతున్నామని తమకున్యాయం చేయాలని కోరారు. వచ్చే నెల లో పింఛన్‌ను పునరుద్ధరించకుంటే వికలాంగుల జేఏసీ తరపున ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.

ఎంపిడివో కార్యాలయం వద్దకు వచ్చిన బాధితులు

ఆరోగ్య, పర్యావరణ అవగాహనపై స్క్రీనింగ్

ప్రజాశక్తి -రొంపిచర్ల : శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ అండ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ టాటా కేన్సర్ కేర్ ఫౌండేషన్, తిరుపతి ఆధ్వర్యంలో రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో ఉచిత ఆరోగ్య – పర్యావరణ అవగాహన, స్క్రీనింగ్ బుధవారం నిర్వహించారు. నోటి కేన్సర్, గర్భాశయ కేన్సర్‌లపై అవగాహన కల్పించారు. మధ్యాహ్నం 2 గంటల నుండి రొంపిచెర్ల కస్తూరిబా విద్యాలయంలో ఉచిత ఆరోగ్య పర్యావరణ అవగాహనా నిర్వహించారు. చెచంరెడ్డిగారి పల్లెకు చెందిన తెలుగు విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉచిత ఆరోగ్య పర్యావరణ అవగాహన స్క్రీనింగ్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టాటా ఫౌండేషన్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ హేమంత్ కుమార్, ముని దామోదర్, సభ్యులు రామ్మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేన్సర్‌పై అవగాహన కల్పిస్తున్న నిర్వాహకులు

విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలి

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : ఉద్యోగావకాశాల కోసం అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవాలని ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు వేణుగోపాల్ అన్నారు. బుధవారం కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్, కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ఫైనల్ ఇయర్ విద్యార్థులందరికీ ఒకరోజు ఉద్యోగ సిద్ధత శిబిరాన్ని నిర్వహించారు. 1ఎం1బి గ్రీస్ స్కిల్స్ అకాడమీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో ఉద్యోగావకాశాలు రావాలంటే నైపుణ్యాలను పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జేకేసీ కోఆర్డినేటర్ డా. ఎం. పంకజ, కెరీర్ గైడెన్స్ సెల్ కోఆర్డినేటర్ డాక్టరు ఎం రేవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించండి

ఉపాధ్యాయుల డిమాండు

ప్రజాశక్తి - యాదమరి: ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు సుమారు 25 వేల కోట్ల ఆర్థిక బకాయిలను వెంటనే దశలవారీగా చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్న డీఏలను మంజూరు చేయాలని ఎస్‌టియు నాయకులు కోరారు. యాదమరి మండలంలో బుదవారం వివిధ పాఠశాలలను సందర్శించిన ఆ సంగం నాయకులు ఉపాధ్యాయుల సమస్యలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, యాదమరి మండల శాఖ నాయకులు పాల్గొన్నారు.

బార్ , రెస్టారెంట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -విజయపురం (నగరి) : నగరి మున్సిపల్ పరిధిలో డీపీఈవో చిత్తూరు ఆదేశాల మేరకు ఏర్పాటు చేయనున్న బార్ అండ్ రెస్టారెంట్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ శ్రీనివాసులు రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దానికి సంబంధించి విధి విధానాలను ఆయన తెలిపారు. నగరి మునిసిపాల్టీలో ఒక బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతి వుందని దానికి టెండర్లను ఆహ్వానిస్తున్నామన్నారు. ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, చిత్తూరు వారు స్వీకరిస్తారన్నారు. దరఖాస్తుదారుడు నాన్ రిఫండబల్ అప్లికేషన్ ఫీజు రూ. 5 లక్షలు, ప్రాసెస్ ఫీజు రూ.10 వేలు చెల్లించాలన్నారు. లైసెన్స్ పొందేవారు మొదటి సంవత్సరం లైసెన్స్ ఫీజు రూ. 55 లక్షలు చెల్లించాలన్నారు. ఏవైనా సందేహాలుంటే నగరి ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించి, లేదా 9440902548 నెంబరుకు ఫోన్‌చేసి తెలుసుకోవచ్చన్నారు.

అన్న క్యాంటీన్ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి- రామకుప్పం: మండల కేంద్ర మైన రామకుప్పం లో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం భూమి పూజ చేశారు. గ్రామ సచివాలయం ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో భవన నిర్మాణానికి ఏర్పాటు చేశారు. రామకుప్పంలో అన్న క్యాంటీన్ పక్కా భవనం లేకపోవడంతో అద్దె రేకుల షెడ్డులో రోజు మధ్యాహ్న భోజనాలు చేపడుతున్నారు. దీన్ని దృష్టిలో వుంచుకుని భవన నిర్మాణం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసరాజు, ఎంపీడీవో లక్ష్మీకాంత్, నేతలు మునస్వామి, నారాయణచారి, ఆనంద రెడ్డి, నరసింహులు, ఆంజనేయ రెడ్డి, రామ్మూర్తి, సీతాపతి, చలపతి, చిన్నకృష్ణ, రఫీ రామకృష్ణప్ప, గుర్రప్ప, కామరాజ్ నాయక్, మనోహర్, రఘు, రామలింగారెడ్డి, సత్తి, పెరుమాళ్, చంద్రారెడ్డి పాల్గొన్నారు.

మౌలిక వసతులు కరువు

చలమంగళం దళితవాడ వాసులకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని చలమంగళం పంచాయతీ చలమంగళం గ్రామ హరిజనవాడ మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ చూపించడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామస్తుల కథనం మేరకు గ్రామంలో అధ్వానంగా ఉన్న వీధులు రోడ్డు మీద వెళుతున్న మురుగునీరు ఇళ్లల్లోకి వచ్చి అనారోగ్య పాలవుతున్నామని ఎస్సీ కాలనీవాసులు వాపోయారు. మంచినీరు కూడా సక్రమంగా రావడం లేదని వీధుల్లో మురుగు నీటి కాలువలు లేక ఇల్లు ముందే నీరు నిలిచి తద్వారా దోమలు వ్యాప్తి చెంది పిల్లలు,పెద్దలకు అనారోగ్య పాలవుతున్నామని ప్రజా ప్రతినిధులకు అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోలేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శి తెలిపినా పట్టించుకోలేదని మండల అభివృద్ధి అధికారి అయినా సమస్యపై స్పందించి తమ గ్రామంలో మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలని మండల జై భీమ్ యువజన సంఘం అధ్యక్షులు అమరనారాయణ, ఎస్సీ కాలనీ గ్రామస్తులు కోరుతున్నారు.

యువతకు ఉద్యోగ అవకాశ కల్పనే లక్ష్యం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పూతలపట్టు: పూతలపట్టు నియోజకవర్గంలో ఉద్యోగ మేళాతో యువతకు ఉపాధి అవకాశాలు అందనున్నాయని ఎమ్మెల్యే మురళీమోహన్ పేర్కొన్నారు. పూతలపట్టు మండలం, పేటమిట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ప్రారంభించారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పేటమిట్ట అమరరాజా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో నిర్వహించిన జాబ్ మేళా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్‌ని స్థానిక నాయకులు, అమరరాజా ప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు దుశ్శాలువలు, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ జాబ్ మేళలో ఎంపికైన యువతే యువకులకు అపా యింట్ మెంట్ ఆర్డర్స్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఎం కోటూరులో తాగునీటి సమస్య

ప్రజాశక్తి -పలమనేరు రూరల్, గంగవరం: పలమనేరు మండలం బయప్పగారి పల్లె గ్రామ పంచాయతీ ఎంకోటూరులో పది రోజులుగా తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాగునీటి బోరు మరమ్మతులు కావడంతో ఈ సమస్య వచ్చిందని అధికారులకు ఈ విషయం తెలిపినా పట్టించుకోవడంలేదని తెలిపారు. విద్యార్థులు తాగు నీరులేక చాలా ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శికి, ఎంపీడీవోకునీ విషయం తెలిపినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కోటూరు గ్రామంలో దళితవాడ ప్రజలు మాట్లాడుతూ 24 గంటల్లో రక్షిత మంచినీటి తాగుబోర్లు మరమ్మతు చేయకపోతే పలమనేరు అంబేద్కర్ విగ్రహం వద్ద ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతామని హెచ్చరించారు.

పాడి రైతులకు అండ

- ఆర్‌టిసి వైస్ ఛైర్మన్ మునిరత్నం

ప్రజాశక్తి-కుప్పం: పాడి రైతులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. కుప్పం మండలం కంగుంది రైతు సేవా కేంద్రంలో బుధవారం పాడి రైతులకు సబ్సిడీపై మొక్క జొన్నను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాడి రైతులకు ప్రభుత్వం అండగా వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

ఇంటింటికీ చెత్త సేకరణ చేయాలి

- జెడ్‌పి డిప్యూటీ సీఈవో

ప్రజాశక్తి- వెదురుకుప్పం: ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణ చేయాలని జెడ్‌పి డిప్యూటీ సిఇఒ వెంకట నారాయణ ఆదేశించారు. వెదురుకుప్పం మండల పరిషత్ కార్యాల యాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలని, సమాచార హక్కు దరఖాస్తులకు నిర్దేశిత గడువు లోపు సమాచారం అందిం చాలన్నారు. అన్నీ గ్రామ పంచాయతీల్లో ప్రతిరోజు ఇంటింటికీ చెత్త సేకరణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషోత్తం, ఏఓ నాగమణి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీవీలు వితరణ

ప్రజాశక్తి- ఐరాల: శ్రీ స్వామివారి ఆలయా నికి సాంసంగ్ కంపెనీకి చెందిన 55” రెండు టీవీలు విరాళం గా అందించారు. సుమారు విలువ 1లక్షా 20 వేలు రూపాయలు విలువ చేసే టీవీలను దాత చిత్తూరు విమ్సన్ అధినేత రవీంద్రనాథ్ , రమణ అందించారు. వీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలను ఈవో పెంచల కిషోర్ అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంటు వాసు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చిట్టిబాబు, ఏఈ పవన్ పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి- రామకుప్పం: ఆలింకో సంస్థ ఆధ్వర్యంలో మూడు చక్రాల సైకిళ్లను ప్రత్యేక ప్రతిభావంతులకు పంపిణీ చేసింది. జడ్పీ హైస్కూల్ ఆవరణలో ప్రజాప్రతితులు, అధికారులు మూడు చక్రాల సైకిళ్లకు దరఖాస్తు చేస్తున్న రామకుప్పం, శాంతిపురం మండలాలకు చెందిన 1465 సైకిల్స్‌ను బుధవారం కుప్పం ఆర్డీఓ శ్రీనివాసరాజు అందించారు. 87 మంది లబ్ధిదారులకు సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీకాంత్, నేతలు మునస్వామి, నారాయణచారి, ఆనంద రెడ్డి పాల్గొన్నారు.

పింఛన్ల తొలగింపుపై సమీక్ష

ప్రజాశక్తి - యాదమరి: పూతలపట్టు నియోజకవర్గంలో పింఛన్ల తొలగింపుపై పూతలపట్టు నియోజకవర్గం అధికారులతో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని తమ కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీమోహన్ పీడీ, నియోజకవర్గ ఎంపీడివోలతో సమావేశమై పెన్షన్ల తొలగింపు పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కమిషనర్ ఫజులుల్లాకి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజాశక్తి - నాయుడుపేట:నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఘనంగా నిర్వహించారు. పలువురు అధికారులు, నాయకులు కమిషనర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ మేనేజర్ ఉరుకుందమ్మ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది కమిషనర్‌కు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉరుకుందమ్మ మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న ఒక మంచి అధికారితో కలిసి పనిచేస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, వైసీపీ నాయకులు, అధికారులు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

టీటీడీని భ్రష్టు పట్టించారు : భూమన

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: బి.ఆర్.నాయుడు టిటిడి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి సంస్థను భ్రష్టు పట్టించాడని, పాప వినాశనంలో బోట్లు షికారు చేయించారని టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ విమర్శించారు. పద్మావతి పురంలోని కరుణాకర్ రెడ్డి నివాసంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత సంవత్సరం వైకుంఠ ఏకాదశి టికెట్ల జారీ కేంద్రం వద్ద తొక్కిసలాట జరిగి, ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు, 60 మందికి గాయాలు అయ్యాయని గుర్తు చేశారు. ఈ ఘటనపై డిప్యూటీ సీఎం, టిటిడి చైర్మన్ క్షమాపణ చెప్పలని కోరితే, అహం అడ్డు వచ్చిందిని ఆగ్రహం వ్యక్తం చేశారు. మసాలా లేకుండా మసాలా వడ అందించడమే గొప్ప అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. టీవీ5 చానల్‌లో వైసీపీ నాయకులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, దీనికి మీపై పదికోట్ల రూపాయలు పరువు నష్టం దావా వేయాలన్నారు. తమ చానెల్ ప్రతినిధిని పెట్టుకుని మొత్తం వ్యవహారాలు నడిపిస్తున్నారని, కాంట్రాక్టర్లుకు ఎవరు బిల్లులు ఇవ్వాలో కూడా మీరే చెప్తున్నారని, టిటిడి చైర్మన్‌ను చూసి అందరూ నవ్వుకుంటున్నాం న్నారు. బి.ఆర్. నాయుడు స్వీపర్‌కు ఎక్కువ దఫేదార్‌కు తక్కువ అని విమర్శించారు. రెండు గంటల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా దర్శనం అన్నారు ఏమయ్యిందని ప్రశ్నించారు. శ్రీవాణి రద్దు చేస్తామని చెప్పి, ఈరోజు ఎక్కువ టిక్కెట్లు ఇస్తున్నారు, రద్దు చేసే దమ్ము మీకు ఉందా..? అని ప్రశ్నించారు. మాపై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలని హితావు పలికారు.

→ సిబిఐ విచారణకు సిద్ధం ←

టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తనపై చేసిన ఆరోపణలకు సీబీఐ విచారణకు తాను సిద్ధమని మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. తిరుపతి పద్మావతి పురంలోని నివాసం వద్ద బుధవారం విలేకరులతో మాట్లాడుతూ టిటిడి చైర్మన్ పదవులు ఉన్న వ్యక్తి రాజకీయాలు మాట్లాడడం, అత్యంత హీనమైన పదజాలాన్ని ఉపయోగించడం శోచనీయమన్నారు. ఇతరులు చేసే సద్విమర్శలను స్వీకరించి, జరుగుతున్న లోటుపాట్లను సరిదిద్దుకోవాల్సిన వ్యక్తి పరుషపదజాలం వాడటం దారుణమన్నారు. తనపై వైఎస్ జగన్, భారతీ రెడ్డి పై బి.ఆర్ నాయుడు చేసిన ఆరోపణలు ఆక్షేపణీయమన్నారు.ఈ సమావేశంలో వైసిపి నగర అధ్యక్షులు మల్లం రామచంద్ర, పసుపులేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాకారులు ఇండియాకు ఆడాలన్నదే లక్ష్యం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి ఎక్కువ మంది క్రీడాకారులు ఇండియాకు ఆడాలన్నదే లక్ష్యమని, అందుకు చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందిస్తుందని సిడిసిఏ జిల్లా అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ తెలిపారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి క్రికెట్ విజయ్ జాయింట్ సెక్రటరీగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైనప్పటి నుంచి ప్రతిభ గల క్రీడాకారులకు ఉన్నతమైన ఆటను కల్పించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిడిసిఏ కార్యదర్శి రవి,కోశాధికారి గిరి ప్రకాష్, ఉపాధ్యక్షులు శ్రీనివాసమూర్తి, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా జట్లు ఛాంపియన్స్‌గా నిలవడం ఆనందం

2025 సంవత్సరంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ జట్లు అన్ని ఫార్మేట్‌లలో ఛాంపియన్స్‌గా నిలవడం ఆనందంగా ఉందని చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ విజయ్ కుమార్ (క్రికెట్ విజయ్) తెలిపారు. ఇటీవల కడపలో జరిగిన ఇంటర్ డిస్టిక్ క్రికెట్ టోర్నీలో అండర్ 16 బాయ్స్ జట్టు, అనంతపురం ఆర్ డి టి స్టేడియంలో జరిగిన సౌత్ జోన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్స్‌గా నిలిచిన అండర్ 23, సీనియర్స్ ఉమెన్స్ జట్లను చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఘనంగా సన్మానించారు.

దివ్యాంగుల పెన్షన్లు తొలగించొద్దు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: దివ్యాంగుల పెన్షన్లు తొలగించొద్దని కెవిపిఎస్ జిల్లా నాయకులు సంక్రాంతి వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో బుధవారం కెవిపిఎస్, డప్పు కళాకారుల సంఘం జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఓవైపు పెన్షన్ నగదు పెంచామంటూనే మరోవైపు తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అన్యాయమని వెంకటయ్య అన్నారు. వికలాంగులకు సామాజిక భరోసా పెన్షన్ పేరుతో నెలకు రూ.6 వేలు ఇవ్వడం ఇష్టం లేక చంద్రబాబు ప్రభుత్వం వికలత్వ పర్సెంటేజీలు పేరు చెప్పి అన్యాయంగా తొలగింపు కార్యక్రమానికి దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలకు జిల్లా వ్యాప్తంగా 30 వేల మంది వికలాంగులు తమ పెన్షన్ హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇదేంటని అడిగిన వికలాంగులకు మళ్లీ సదరం క్యాంపుకు వెళ్లి ధ్రువీకరణ పత్రాలు తెచ్చుకోండంటూ ఉచిత సలహాలివ్వడం అన్యాయమని వాపోయారు. వికలాంగులు మళ్లీ సదరం క్యాంపు నుంచి ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే కనీసం ఆరు నెలల సమయమైనా పడుతుందని వివరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రద్దయిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరారు. లేకుంటే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పెంచలయ్య, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి వేణు పాల్గొన్నారు.

పెన్షన్లు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: సత్యవేడు నియోజకవర్గం, బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో తొలగించిన వికలాంగుల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పునరాలోచించి, దివ్యాంగుల పెన్షన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బాధితులతో ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చంద్రమ్మ, పెన్షన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్రంలో 30 వేల మంది దివ్యాంగుల పింఛన్లు రద్దు చేయడం దుర్మార్గమని భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు బుధవారం పుత్తూరు అంబేద్కర్ భవన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ, నిరసన చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాధాకృష్ణ హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, పుత్తూరు ప్రాంత కార్యదర్శి మహేష్, ఏఐటియుసి నాయకులు చంద్రబాబు, గోపి, శరవణ, కృష్ణారెడ్డి, రమేష్, రమణ, వెంకటరత్నం, సల్వా రాజా చారి బాబు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ రెవెన్యూ ధ్రువ పత్రాలను సృష్టించిన వారిని అరెస్ట్ చేయాలి

ప్రజాశక్తి - సత్యవేడు : సత్యవేడు మండలంలో, నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి అమాయక ప్రజల భూములను తమ పేరుతో రిజిస్టర్ చేసుకొని తద్వారా భూయజమానులను కోర్టు చుట్టూ తిప్పుతున్న మోసగాళ్లను అరెస్ట్ చేయాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దేశాండి అరుణాచలం, సిపిఎం మండల కార్యదర్శి మెలుగు రమేష్‌లు డిమాండ్ చేశారు. బుధవారం సత్యవేడు పోలీస్ స్టేషన్ ముందు కెవిపిఎఫ్ ఆధ్వర్యంలో బాధితులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సత్యవేడు మండలం, పేరడం గ్రామంలోని జి.మదికి పూర్వికంగా సంక్రమించిన సొంత భూమిని, శిరణంబూదూరు గ్రామానికి చెందిన కుమార్ అనే వ్యక్తి నకిలీ డాక్యుమెంట్ సృష్టించి, అటు రెవెన్యూ అధికారులను ఇటు రిజిస్ట్రేషన్ అధికారులను బోల్తా కొట్టించి తన భార్య మీద రిజిస్టర్ చేయించుకున్నారని ఆరోపించారు. స్థానిక సివిల్ కోర్టులో కేసు వేసి అమాయకులైన మది కుటుంబీకులను కోర్టు చుట్టూ తిప్పుకోవడంతో అటు సమయం, డబ్బు వృదా అవుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. సిపిఎం నాయకులు రమేష్ మాట్లాడుతూ కుమార్‌పై కేసు నమోదు చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎస్ఐ నిరసన కార్యక్రమం వద్దకు చేరుకొని నకిలీ రెవెన్యూ ధృవపత్రాలను సృష్టించిన సూత్ర దారిపై ఎఫ్ఐఆర్ వేసి చట్టపరంగా చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీ ఇవ్వడంతో నిరసనను విరమించారు. ఈ కార్యక్రమంలో మురళి, కిష్టయ్య, మునస్వామి, అమ్ములు రోస్లిన్, మది, సుశీల, కొల్లాపురి, వీరమ్మ, లక్ష్మీ, రాణమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి మెట్టు చిరు వ్యాపారుల గోడు వినేది ఎవరు...?

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):తిరుమలకు కాలినడకన వచ్చే శ్రీవారి భక్తులకు చిరు తిండ్లు అమ్ముకుంటూ గత 25 ఏళ్లుగా పొట్ట పోసుకుంటున్న 30 కుటుంబాలను అకారణంగా అడ్డుకొని వ్యాపారాలు చేసుకోనివ్వకుండా అడ్డుకోవడంతో తమకు శాశ్వత గుర్తింపు ఇవ్వాలని న్యాయం కోసం ఏడాది పాటుగా టీటీడీ పరిపాలన భవనం ముందు నిరసన దీక్ష చేస్తూ నిరీక్షిస్తున్నారు. నిరసన దీక్ష చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా తమ గోడు ఇప్పటికైనా పట్టించుకోండి మహాప్రభో అంటూ గురువారం టిటిడి పరిపాలన భవనం వద్ద 30 కుటుంబాలకు సంబంధించిన వారితో " వెంకన్నకు వేడుకోలు "అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు శ్రీవారి మెట్టు చిరు వ్యాపారస్తుల సంఘం గౌరవాధ్యక్షులు జయచంద్ర, కార్యదర్శి లోకనాథం, అధ్యక్షులు చిట్టిబాబు తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నిరసన దీక్ష చేపట్టి ఏడాది కాలంలో రాష్ట్ర ముఖ్యమంత్రిని, ఉపముఖ్యమంత్రిని, మంత్రులను, జిల్లా ఇన్చార్జి మంత్రిని, ఎమ్మెల్యేలను, టిటిడి చైర్మన్‌ను, ఈవోను, అదనపు ఈవోను కలిసి తమకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. వీరంతా తప్పకుండా న్యాయం చేస్తారంటారే కానీ ఆ దిశగా చర్యలకు ఉపక్రమించడం లేదన్నారు. అలిపిరి మెట్ల మార్గంలో చిరుత దాడి చేసిందని శ్రీవారి మెట్టు మార్గంలో వ్యాపారాలు చేసుకునే తమను ఇబ్బందులకు గురి చేయడం సరికాదని, పులి దాడి జరిగిన ప్రాంతంలో కొత్తగా దుకాణాలు వచ్చాయని, వాటికి అనుమతులు ఎలా వచ్చాయో ఆ శ్రీవారికి ఎరుక అన్నారు. వ్యాపారాలు చేసుకోనివ్వకపోవడంతో ఈ వ్యాపారాన్ని నమ్ముకున్న తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నమైందని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలను చదివించుకోలేక, కుటుంబాన్ని పోషించుకోవడం కష్టంగా మారుతోందని, ఇప్పటికైనా శ్రీవారి మెట్టు మార్గంలో వ్యాపారాలకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గురువారం నిర్వహించే వెంకన్నకు వేడుకోలు వినూత్న కార్యక్రమానికి పార్టీలకతీతంగా, సంఘాల కతీతంగా, నగర ప్రజలు తమకు మద్దతుగా నిలవాలని కోరుకుంటున్నామన్నారు.

బంగారు కుటుంబాలకు మార్గదర్శిగా కమిషనర్ మౌర్య

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఏడు బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని ఆదర్శంగా నిలిచారు. పేదలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను నిలపాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన పి4 కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య భాగస్వాములై నిరుపేదలైన ఏడు కుటుంబాలకు అండగా నిలబడుతున్నారు. బుధవారం ఆ కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి వివరాలు తెలుసుకుని చలించిపోయారు. ఓ చిన్నారికి తండ్రి, తల్లి లేకపోవడం తెలుసుకుని, మీ కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు లేని చిన్నారికి విద్యను, తండ్రి లేని ఇద్దరు పిల్లలకు, తండ్రి లేని మరో బాలికకు విద్యను, అందిస్తానని హామీ ఇచ్చారు. ఇల్లు లేని ఓ కుటుంబానికి ఇల్లు ఇప్పిస్తానని, జీవనోపాధి కోసం ఒకరికి తోపుడు బండి, కిరాణా షాపు పెట్టుకునేందుకు తను ఆర్థికంగా సాయం అందించేందుకు కమిషనర్ అంగీకరించారు. ఇందుకు బంగారు కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశారు. నగరంలోని పేదలను (బంగారు కుటుంబాలు) ఏదో విధంగా సాయం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు రావాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

సింహాచలకండ్రిగ రిజర్వ్ ఫారెస్ట్ భూ వివాదానికి పరిష్కారం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సింహాచలకండ్రిగ రిజర్వ్ ఫారెస్ట్ భూ వివాదానికి ఎట్టకేలకు ఓ పరిష్కారం దొరికింది. దళితులకు అక్కడి అటవీ ఫలాలతో పాటు 1.50 ఎకరాల భూమిని మరో చోట ఇచ్చేందుకు కలెక్టర్ హామీ ఇచ్చారు. స్థానిక పీఆర్ అతిది గృహంలో జిల్లా కలెక్టర్ ఫారెస్ట్, రెవెన్యూ శాఖల అధికా రులతో సమావేశమయ్యారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో సమావేశం జరిగింది. సింహాచకండ్రిగ రిజర్వ్ ఫారెస్టు, దళితులకిచ్చిన పట్టాల అంశంపై గతంలో జరిగిన పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు. వివాదాస్పద భూమిని రిజర్వ్ పారెస్టుగానే ధ్రువీకరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచే ఫారెస్ట్ ద్వారా వచ్చే ఫలాలను దళితులకు అందించాలని సూచించారు. అదేవిధంగా మూడు నెలల కాలంలో ఒక్కో దళిత కుటుంబానికి మరోచోట 1.50 ఎకరాల చొప్పున పంపిణీ చేసేందుకు అంగీకరించారు. ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, డీఎఫ్ఓ వివేక్, ఎఫ్ఆర్వో లోకేష్, తహశీసిల్దార్ జనార్ధన్ రాజు పాల్గొన్నారు.

మఠం పరిపాలనా కార్యాలయం మార్పు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి, గాంధీ రోడ్డు, శ్రీ స్వామి హథీరాంజీ మఠం శిథిలావస్థకు చేరిన భవన ప్రాంతాలను తిరిగి నిర్మించడానికి చేస్తున్న ప్రక్రియలో భాగంగా బుధవారం మఠం పరిపాలన కార్యాలయాన్ని మఠాధిపతి అధికారిక నివాసం (డోలు)లోకి మఠం అధికారులు మార్పు చేశారు. రికార్డులను, బీరువాలను, కంప్యూటర్లు, టేబుల్లు కుర్చీలను కార్యాలయ పరిపాలనకు అనుకూలంగా సిద్ధం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మఠం పర్యవేక్షణ అధికారి కేశవులు, లా ఆఫీసర్ కవిత, సిబ్బంది సీతారాం, మధు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

267 మందికి టిడిఆర్ బాండ్లు పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నగరపాలక సంస్థ పరిధిలోని మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలాలు కోల్పోయిన 267 మందికి టిడిఆర్ బాండ్లను బుధవారం పంపిణీ చేశామని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ పారదర్శకంగా బాండ్లు పంపిణీ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించామని, అందరి దరఖాస్తులు పరిశీలించి ఆన్లైన్ చేశామన్నారు. పలు మార్లు టిడిఆర్ కమిటీ సభ్యులు ఆన్లైన్ ద్వారా సమావేశమై అన్ని పత్రాలు సక్రమంగా ఉన్న వారిని గుర్తించామని అన్నారు. ఈ ప్రక్రియలో ఇప్పటి వరకు 267 మందికి టిడిఆర్ బాండ్లు పంపిణీ చేశామని అన్నారు. ఈ సమావేశంలో డిసిపి ఖాన్, ఏసిపి లు మూర్తి, మధు, టిపిఓ వంశీ, ప్లానింగ్ సెక్రటరీ లు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడద

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని 28 పంచాయతీలలో కుక్కలు బెడద అధికమైంది. రోడ్డు మీద వెళ్లే పిల్లలను, పెద్దలను, వాహన చోదకులను సునకాలు తరుముతున్నాయి. మేకపిల్లలు, కోళ్లు, గొర్రె పిల్లలపై దాడి చేస్తున్నాయి. పాఠశాలల వద్ద కుక్కలు అధికంగా తిరుగుతుండటంతో చిన్నారులు భయభ్రాంతులకు గురవుతున్నారు. పంచాయతీ అధికారులు దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:నగరంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను బుధవారం ఉదయం కమిషనర్ ఎన్.మౌర్య అధికారులతో కలసి పరిశీలించారు. నగరంలోని నిమ్మకాయల వీధి, మిట్ట వీధి, రాములవారి గుడి వీధి, కాళికమ్మ గుడి తదితర ప్రాంతాల్లో కార్పొరేటర్లు కుడితి సుబ్రమణ్యం, శైలజ, అధికారులతో కలసి పరిశీలించారు. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కువగా ఉండడంతో నీరు అక్కడే ఆగి పోయి అపరిశుభ్రత అవుతోందన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుని కాలువలు శుభ్రం చేసి, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. చెత్తకుప్పలు తొలగించాలన్నారు. ప్రజలు కూడా తమవంతు సహకారం అందించాలని కోరారు. కమిషనర్ వెంట హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మధు, డిఈలు రాజు, శిల్ప, సూపర్ వైజర్ చెంచయ్య తదితరులున్నారు.

పాఠశాలకు ఐడిబిఐ బ్యాంకు వారి వితరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:బైరాగి పట్టెడ, డాక్టర్ డి.రామానాయుడు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలకు లక్ష 15 వేల రూపాయల విలువగల వస్తువులు కంప్యూటర్, ర్యాక్స్, బీరువా, టేబుల్స్‌ను బుధవారం ఐడిబిఐ బ్యాంక్ ఎజిఎం శ్యాంసుందర్ పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి బ్యాంకు వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ అన్నమయ్య సర్కిల్ బ్రాంచ్ మేనేజర్ పల్లి సురేష్, మేనేజర్ రాజేష్, జిల్లాఐటీ సెల్ ధనంజేయులునాయుడు, భవిత కోఆర్డినేటర్ చంద్రశేఖర్, క్లస్టర్ హెచ్ఎం పరంధామనాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హేమాద్రి బాబు, ఎంజీఎం హైస్కూల్ ఉపాధ్యాయులు బండి మధుసూదన్ రెడ్డి, రేణుకాదేవి, కదిరి రవి, షబానా బేగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులను వ్యాపారవేత్తలుగా చేయడమే లక్ష్యం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు, ఆదిశంకర డీమ్డ్ టూ బి యూనివర్సిటీలో బుధవారం విద్యార్థి ఆవిష్కరణోత్సవం 2025 ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఐఐసి కన్వీనర్ ప్రణయ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంకి పెంచలయ్య మాట్లాడుతూ విద్యార్థులను భావి భారత పారిశ్రా మిక వేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదువుకొని, జీవితంలో ఉన్నత స్థానంకి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో డీమ్డ్ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజయ్య ,డాక్టర్ టిపి శశి కుమార్, డా. కె ధనుంజయ, డా. జెవైఎన్. నాయుడు, సురజ్ మండల్, సాయి నాథ్, నీలా మణికంఠ, సాయి కిరణ్, ఏవో రామయ్య తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో పద్ధతిలో వినాయక మండపాలకు అనుమతి

ప్రజాశక్తి- తిరుపతి టౌన్, సిటీ: తుడా మైదానంలోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వినాయక మహోత్సవ కమిటీ కార్యాలయాన్ని బుధవారం ఉదయం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రారంభించారు. వీధుల్లో వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ఉత్సవ కమిటీని సంప్రదించి అనుమతులు పొందాలని ఎమ్మెల్యే కోరారు. మట్టితో చేసిన విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈనెల 31 వ తేది నిమజ్జనం చేయాలని నిర్ణయించినందున, ఆరోజు విగ్రహాలను వినాయక సాగర్‌కు తరలించాలని విజ్ఞప్తి చేశారు. వినాయక మండపాల ఏర్పాటు, నిర్వహణకు సంబంధించి కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. ఎటువంటి ఫిర్యాదులు ఉన్నా ఈ కాల్ సెంటర్‌కు తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని ఆమె చెప్పారు. మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఉచితంగా ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినాయక మహోత్సవ కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, కార్పొరేటర్ అన్నా అనిత, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సన్నద్ధం కండి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏఐటియుసి పుత్తూరు డివిజన్ రెండవ మహాసభలు బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి, కే.రాధాకృష్ణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడచిన రెండు సంవత్సరాలలో హమాలీ కార్మికుల కూలీల పెంపుకు, ఆశా కార్మికుల సమస్యలు పరిష్కరానికి, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం రాష్ట్రంలో తిరిగి పునరుద్ధరించాలని ఏఐటియుసి పోరాటాలు జరిపిందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుపరిచే విధంగా సాగిస్తున్న పోరాటాలు విజయవంతం కావాలని, ఏఐటియూసీ విస్తరణపై పనిచేయాలన్నారు. లేబర్ కోడ్లకు వ్యతిరేక నిరసనలు, విశాఖ ఉక్కులు ప్రైవేట్ పరం హానివ్వకుండా ఆపటం వంటి పోరాటాలపై విశేష కృషి చేసినట్లు తెలిపారు. ఈ మహాసభ ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరించారు. మహాసభలకు గోపి అధ్యక్షత వహించగా, మహేష్, చంద్రబాబు, రమణయ్య, మారెమ్మ, శరవణ తదితరులు ప్రసంగించారు. ఈ మహాసభల్లో కార్మిక నాయకులు బాబు మేస్త్రి, రమేష్, భారతి, కృష్ణారెడ్డి, మునికృష్ణ, తులసి, అంకమ్మ, విజయ్, వెంకట ముని, రమేష్, పెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి ఆకాష్‌లో 'ఆంథే 2025' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:తిరుపతి: ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఆంథే 2025 పరీక్ష ద్వారా దేశవ్యాప్తంగా సుమారు 250 కోట్ల రూపాయల విలువైన స్కాలర్షిప్లను ప్రకటించినట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఎయిర్ బైపాస్ రోడ్, సంస్థ కార్యాలయంలో స్టేట్ అకాడమిక్ ఆపరేషన్ హెడ్ ఆర్ వి ఎస్ ఎన్ మూర్తి, రీజనల్ సేల్స్ హెడ్ నిశాంత్ మిత్రా, సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ కుమార్, రీజనల్ మార్కెటింగ్ హెడ్ మోడేం నరసింహులు, బ్రాంచ్ మేనేజర్ సుబ్రమణ్యం పోస్టర్ విడుదల అనంతరం విలేకరులతో మాట్లాడారు. పరీక్షలు అక్టోబర్ 4 నుంచి 12 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి ఉచిత శిక్షణ, క్యాష్ ప్రైజ్ ప్రకటించినట్లు తెలిపారు. ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు క్లాస్‌రూమ్, ఆకాష్ డిజిటల్, ఇన్విక్టస్ కోర్సుల కోసం స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడతాయన్నారు. ఈ అవకాశాన్ని 9 నుంచి ఇంటర్ చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సాయి రాజ్, చిరంజీవి సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:తిరుపతి జిల్లా ఆటో కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా మహాసభ తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం పర్యవేక్షణలో కమిటీ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఆటో కార్మిక కుటుంబానికి 25 వేల రూపాయలు తక్షణమే అమలు చేయాలని, వాహన మిత్ర 13 లక్షల మందికి అమలు చేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, యువగళంలో నారా లోకేష్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఆటో కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఆటోలకు సబ్సిడీ లోన్ ఇవ్వాలని తీర్మానాలను ఆమోదించారు. జిల్లా నూతన కమిటీని ఎన్నికల్లో జిల్లా గౌరవ అధ్యక్షుడిగా ఎస్.జయచంద్ర, జిల్లా అధ్యక్షులుగా లక్ష్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమణయ్య, కోశాధికారిగా గోపి, ఉపాధ్యక్షులుగా తంజావూరు మురళి, భాస్కర్ రెడ్డి, విజయ్,,ఎస్కే బాదుల్లా కార్యదర్శులుగా వై కుమార్, జే వాసు, ఎస్ మనీ, వీరితోపాటు మరో 25 మందిని జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ఆటో కార్మికుల సమస్యలపై పనిచేస్తుందని, ప్రభుత్వం నుంచి ఆటో కార్మికులకు రావలసిన సౌకర్యాల కోసం పోరాడుతుందని తెలిపారు.

వాకర్స్ అసోసియేషన్లకు రక్తపోటు యంత్రాలు అందజేత

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి సరోజినీదేవి రోడ్డు, వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ కార్యాలయంలో వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ అధ్వర్యంలో ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్స్ సహకారంతో తిరుపతిలోని అన్ని వాకర్స్ అసోసియేషన్లకు సుమారు 2లక్షల రూపాయల విలువైన100 బీపీ సూచించు యంత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ రీజనల్ కౌన్సిలర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ వాకర్స్‌కు ఆరోగ్యంపట్ల సహాయసహకారాలు అందజేయడమే వాకర్స్ అసోసియేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ నాయుడు శివగణేష్, వాకర్స్ అసోసియేషన్, శివారెడ్డి, వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ అనసూయమ్మ, సీతమ్మ వాకర్స్ అసోసియేషన్ , శేషాద్రి పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ సేవలు ఎనలేనివి

మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతా మోహన్

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాజీవ్ గాంధీ విగ్రహానికి మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతా మోహన్ నివాళులు అర్పించారు. స్థానిక పాత కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ గొప్ప నాయకుడని, 35 వేల ప్రాథమిక పాఠశాలలను మారుమూల పల్లెల్లో ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక, ప్రాథమిక పాఠశాలలను మూసేస్తోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనను తీవ్రంగా విమర్శించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని, యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి గౌడ్, రవి, తేజోవతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంటా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ తీసుకువచ్చిన సంస్కరణల ఫలితాలు నేడు అనుభవిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూల చంద్రశేఖర్, రాష్ట్ర బిసి సంఘం నాయకులు గుంటమడుగు సుబ్బరామరాజు, రావూరి బ్రహ్మయ్య, చిల్లకూరు మండలం అధ్యక్షుడు వేమయ్య, నాయకులు మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శాంతిప్రియకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ :శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధన విద్యార్థిని శాంతిప్రియకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య అనురాధ తెలిపారు. ఆచార్య బి.విజయలక్ష్మి డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ మార్గదర్శకత్వంలో 'ఎంపవరింగ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్స్ త్రూ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్ (ఎఫ్.పి.ఓలు)' అంశంపై శాంతి ప్రియ పరిశోధన గ్రంథం సమర్పించారు. ఇందుకుగాను డాక్టరేట్ ప్రధానం చేసినట్లు వెల్లడించారు. శాంతి ప్రియను పలువురు అభినందించారు.

కాకాణిని కలిసిన చిల్లకూరు సాయి

ప్రజాశక్తి-కోట : వైఎస్ ఆర్సిపి మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని వైఎస్ఆర్సిపి గూడూరు నియోజకవర్గం విద్యార్థి విభాగం యువ నాయకులు చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కాకాణి జైలు నుంచి విడుదలైన సందర్భంగా చిల్లకూరు సాయి శాలువా కప్పి స్వాగతం పలికారు. అక్రమ మద్యం కేసులు బనాయించి జైలుకు పంపినప్పటికీ ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో కడిగిన ముత్యంలా బయటకు రావడం జరిగిందని చిల్లకూరు సాయి తెలిపారు. వైసీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించకుండా రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో నడిపించాలన్నారు. ఇటీవల నెల్లూరుకు కాకాణిని పరామర్శించడానికి జగన్మోహన్ రెడ్డి రావడం తెలిసి పోలీసులు ఎన్నో ప్రయత్నాలు చేసినా అభిమానులను ఆపలేక పోయారన్నారు.

సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు, పుత్తూరు మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌సి రాఘవేంద్ర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాజీ మార్గంలో కేసులు పరిష్కరించుకుంటే సమయం, ధనం ఆదా అవుతాయన్నా రు. లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పని, పై అప్పీల్ ఉండదని తెలిపారు. పోలీసులు, న్యాయ వాదులు లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేలా చొరవ చూపాలన్నారు.

ఐటీఐలో దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ డి.ఎల్.టి.సి/ఐ.టి.ఐ. 2025-2026 విద్యా సంవత్సరా నికి గాను సైంటిఫిక్ గ్లాసు అండ్ నియాన్ సైన్ ట్రేడ్‌లో ఖాళీ అయిన సీట్లుభర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఐటీఐ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ (ఎఫ్ఏసి) వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆసక్తి గల అభ్యర్థులు వెబ్సైట్‌లో ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది 26 అని, అభ్యర్థులు 29వ తేది గూడూరు ప్రభుత్వ డి.ఎల్.టి.సి. /ఐ.టి.ఐలో ఒరిజనల్ సర్టిఫికెట్లతో హాజరు కావాన్నారు.

అన్నదాత సుఖీభవ రూ.2.27 కోట్ల చెక్కు పంపిణీ



ప్రజాశక్తి - పిచ్చాటూరు: రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. బుధవారం ముడియూరు రైతు సేవా కేంద్రలో పెయ్య దూడల ప్రదర్శన, అన్నదాత సుఖీభవ మెగా చెక్కు పంపిణీ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం అమలు ద్వారా కూటమి ప్రభుత్వం రైతు బంధు ప్రభుత్వంగా మారిందని స్పష్టం చేశారు. అనంతరం పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాడి రైతులు తమ పెయ్య దూడల ప్రదర్శనలో పాల్గొన్నారు. అనంతరం రైతు సేవా కేంద్ర ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలానికి చెందిన రైతులకు అన్నదాత సుఖీభవ తొలి విడత నగదు క్రింద రూ.2.27 కోట్లు మెగా చెక్కును పంపిణీ చేశారు. మండలంలో ఇంకా ఎవరైనా అర్హులైన లబ్దిదారులు ఉంటే వారు అందుబాటులో ఉన్న రైతు సేవా కేంద్రం ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ డి.ఇలంగోవన్ రెడ్డి, పద్దు రాజు, ఆయకట్టు చైర్మన్ రవి, ఢిల్లీ బాబు, రాజేశ్వరి, రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

రౌడీయిజాన్ని ఉపేక్షించం : ఎమ్మెల్యే పాశిం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రౌడీ యిజాన్ని ఉపేక్షించమని గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవిత ఖైదు అనుభవిస్తున్న అవిలేల శ్రీకాంత్ పెరోలుకి నేను ఇచ్చిన సిపార్సు లెటర్ ప్రభుత్వం రిజెక్ట్ చేసిందన్నారు. గూడూరు ఎమ్మెల్యేగా నేను ఇచ్చిన లెటర్‌తో శ్రీకాంత్‌కి పెరోలు ఇవ్వలేదని పేర్కొన్నారు. శ్రీకాంత్ తల్లి ఆరోగ్యం సరిలేదని గ్రీవెన్స్‌లో నాకు అర్జీ ఇవ్వడంతో లెటర్ ఇచ్చానే తప్ప వేరే ఆలోచనతో ఇవ్వలేదన్నారు. పేదప్రజలు వచ్చి కష్టాలు చెప్పుకుంటే మనసు చలించి లెటర్స్ ఇస్తానే తప్ప వేరే ఉద్దేశ్యం లేదని తెలిపారు. పెరోలు ఎవరు సిపార్సుచేస్తే ఇచ్చారో ప్రభుత్వం విచారణ చేపడుతుందనీ తెలిపారు. తప్పు చేసిన వారిపై కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలని నా పై ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేశ్వర రాజు, నెలబల్లి భాస్కర్ రెడ్డి , చిన్న వై.ఎస్సార్, పెంచలయ్య , తదితరులు పాల్గొన్నారు.

ఈ - పంట నమోదు తప్పనిసరి

ప్రజాశక్తి-వెంకటగిరి: ఈ పంట నమోదు తప్పనిసరని జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్ రావు తెలియజేశారు. బుధవారం వెంకటగిరి మండలం, యాతలూరు, సిద్దవరం రైతు సేవా కేంద్రాలను ఆయన సందర్శించారు. పంట నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. యాతలూరు రైతు సేవా కేంద్ర పరిధిలోని రైతులతో అన్నదాత సుఖీభవ, పి.యం. కిసాన్, విత్తనములు, పచ్చి రొట్ట విత్తనాలు, ఎరువుల సరఫరా, పంట కోతలు, మార్కెట్ ధరల గురించి చర్చించారు. ప్రధానంగా ఈ పంట నమోదు ప్రాముఖ్యతను రైతులకు తెలియజేశారు. రైతు సేవా కేంద్ర పరిధిలో పనిచేయుచున్న గ్రామ వ్యవసాయ సహాయకుల పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు, వెంకటగిరి డా. పి.అనసూయ, వ్యవసాయాధికారులు డా.ప్రవీణ, డా.సుజాత, గ్రామ వ్యవసాయ సహాయకులు గురు బ్రహ్మం, మానస, అశోక్, రైతులు పాల్గొన్నారు.

వైకుంఠనాథ స్వామి ఆలయంలో చోరీ

ప్రజాశక్తి - కెవిబి పురం: కెవిబిపురం మండలం, కాట్రపల్లిలో వైకుంఠనాథ స్వామి ఆలయంలో దొంగలు పడి బంగారు ఆభరణాలు, హుండీ నగదు చోరీ చేశారు. బుధవారం ఎస్సై నరేష్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. కాట్రపల్లి లోనే నాగాలమ్మ గుడిలో కూడా దొంగతనం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మొత్తం బంగారు, హుండీ డబ్బులు 10 లక్షల వరకు ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

మా కడుపులు కొట్టొద్దు.. రోడ్డున పడేయొద్దు

విన్ టెక్ పరిశ్రమ వద్ద ఉద్యోగుల ఆందోళన

ప్రజాశక్తి-రేణిగుంట: ఉత్పత్తి..ఉపాధి..ఆర్థిక స్వావలంబన పేరిట పురుడు పోసుకుంటున్న కార్పొరేట్ పరిశ్రమల అసలు రంగు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. పరిశ్రమ యాజమాన్యాల మోసా లను గుర్తిస్తున్న ఉద్యోగులు, కార్మికులు ఆందోళన బాటపడుతున్నారు. మొన్న కార్బన్ - నియో లింక్ పరిశ్రమ యాజమాన్య మోసానికి వ్యతిరేకంగా కార్మికులు ఆందోళన బాట పట్టగా తాజాగా విన్ టెక్ ఎలక్ట్రానిక్ పరిశ్రమ ఉద్యోగులు రోడ్డెక్కారు. బుధవారం సాయంత్రం పరిశ్రమ ఎదుట బైఠాయించి మా కడుపులు కొట్టొద్దు.. రోడ్డున పడే యొద్దంటూ నినాదాలు చేశారు. బాధిత ఉద్యోగుల కథనం మేరకు.. తిరుపతి- రేణిగుంట ఇండస్ట్రియల్ కారిడార్‌కు అనుబంధంగా నెలకొల్పిన విన్ టెక్ ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమ-1, 3లలో 200 మంది ఉద్యోగులు, 2 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. అయితే పరిశ్రమ లాభాల్లో నడుస్తున్న వేళ ఈ ఏడాది ఏప్రిల్ లో లక్సేర్ కంపెనీతో వింటెక్ ఒప్పందాన్ని కుదుర్చు కుంది. కార్మికులు, ఉద్యోగులతో పాటు ఆస్తులు, ముడి సరుకును బేరానికి పెట్టింది. జూన్ 10వ తేదీన అగ్రిమెంట్ ను కుదుర్చుకోగా, జూలై 2వ తేదీన లక్సే ర్ కంపెనీ యాజమాన్యం మీరంతా ఇకపై మావాలంటూ ప్రకటన విడుదల చేసింది. జూలై 31వ తేదీన లా కౌట్ చేస్తున్నట్లుగా ప్రకటిస్తూ లక్సేర్ యాజమాన్యం కార్మికులు, ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఈ క్రమంలో 2 వేల మంది కార్మికులను విధుల నుంచి తొలగించగా, 200 మంది ఉద్యోగులను మాత్రం యధాతధంగా ఉంచింది. అయితే పరిశ్రమలో ఉత్పత్తులు జరగకున్నా వింటెక్ పరిశ్రమే ఉద్యోగులకు వేతనాలు చెల్లించింది. ఆగస్టు నెల కూడా తామే వేతనాలు చెల్లిస్తామంటూ హామీ ఇచ్చింది. సెప్టెంబరు నెల నుంచి మీ బాధ్యత మాది కాదంటూ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా ఇటీవల విన్ టెక్ పరిశ్రమపై జీఎస్టీ దాడులు జరగడంతో కేంద్రానికి రూ. 250 కోట్లు ఎగ్గొట్టడంతో పరిశ్రమ విశ్వసనీయత దెబ్బతిందనీ, కొనుగోళ్లు జరగలేదని లక్సేర్ తెలిపింది. అందుకే తమ ఒప్పందాన్ని రద్దు చేసుకుంటున్నామనీ, మీరు మరో దారి చూసుకోవా లంటూ ఉద్యోగులకు తేల్చి చెప్పింది. అంతేకా కుండా ప్లాంట్-1లో ఉన్న ముడి సరుకును బయ టకు తరలించింది. దీంతో ఉద్యోగులంతా తిరగ బడ్డారు. మా ఉద్యోగాలకు భద్రత కల్పించాలంటూ రోడ్డు ఎక్కడం గమనార్హం.

ఉద్యోగులను కొనసాగించాలి:సీఐటీయూ

విన్ టెక్(లక్సేర్) పరిశ్రమ వద్ద ఆందోళన చేపడుతున్న ఉద్యోగులను సిఐటియు నాయకులు పరామర్శించారు. వారికి మద్దతుగా నిలబడ్డారు. ఒప్పందం మేరకు లక్సేర్ కంపెనీ ఉత్పత్తులను ప్రారంభించాలనీ, ఉద్యోగులను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లాకౌట్ నేపథ్యంలో ఉపాధి కోల్పోయిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సూచించారు. లేకుంటే ఆందోళన తప్పదని హెచ్చరించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, జయచంద్ర, మునిరాజా, కరిముల్లా, సెల్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలకున్న కేబుల్స్ తొలిగించండి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : కేబుల్ ఆపరేటర్స్ విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేస్తున్న కేబుల్స్‌ను వెంటనే తొలగించాలని ఎస్పీడీసీఎల్ తిరుపతి టౌన్ డివిజన్ విద్యుత్ ఈ.ఈ. విన్నకోటి చంద్ర శేఖర్ రావ్ కోరారు. స్థానిక ఓల్డ్ తిరుచానూరు రోడ్డులోని కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ డివిజన్‌కి 11 కెవి విద్యుత్ సరఫరాలో మెరుగైన సేవలు అందించినందుకు సిబ్బందికి అభినందనలు తెలిపారు. కేబుల్ ఆపరేటర్స్ కేబుల్స్ తొలగించకుంటే, తాము ఇప్పటికే సిద్ధం చేసిన యాక్షన్ ప్లాన్ అమలు చేస్తామని హెచ్చరించారు. త్వరలో తిరుపతి కేంద్రంగా 500 మంది డెలిగేట్స్ తో నిర్వహించనున్న మహిళా సాధికారత కార్యక్రమానికి ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా చూసుకుంటామన్నారు. వినాయక మండపాలలో విద్యుత్ చార్జీలను ఆన్లైన్‌లో పే చేయవచ్చని, విద్యుత్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

కూటమి ప్రభుత్వంలో పింఛన్ల కోత

ప్రజాశక్తి - కేవీబి పురం: కేవీబి పురం మండలం, ఎంపీడీవో కార్యా లయం వద్ద బుధవారం గురుకుల కండ్రిగ, కొత్తూరు వగతూ రు, పేరుందేశం గ్రామాలలో పింఛను పొందుతున్న 143 పింఛన్లు తొలగించడంతో సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిం చారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి నాగలాపురం నాగరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పేరుతో వికలాంగులు కడుపు కొట్టిందని, ఇది సరైన పద్ధతి కాదని వికలాంగులు ఏ పనికి పోలేకుండా ఇబ్బంది పడుతున్నారని, అటువంటి వారి పింఛన్లు తొలగించడం సరికాదన్నారు. ఇస్తున్న పెన్షన్ కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో మాలతికి వినత పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మనోహర్, సుధాకర్, రామిరెడ్డి, మానచి గోవర్ధనమ్మ, కే మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యా విధానంలో మార్పు అవశ్యం

ప్రజాశక్తి - క్యాంపస్ : కేంద్ర ప్రభుతం తీసుకొచ్చిన విద్యా విధానంలో నూతన మార్పులతోనే దేశ సత్వర అభివృద్ధి సాధిస్తుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ హాలులో ఎన్ఈపి -20 20 ఎట్ ది రేట్ ఫైవ్ ఇయర్స్, పాలసీ, ప్రాక్టీస్, అండ్ ప్రోగ్రెస్ అనే అంశంపై ఏబీఆర్ఎస్ఎం, వాయిస్ ఆఫ్ తిరుపతి అకడమిషియన్స్ సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన ఏబిఆర్ఎస్ఎం రాష్ట్ర అధ్యక్షులు ఆచార్య వైవి రామిరెడ్డి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి 5 సంవత్సరాలు అయిన సందర్భంగా ఏబీఆర్ఎస్ ఎమ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాలలో 500 సదస్సులు నిర్వహించి వాటి నుంచి వచ్చినటువంటి సూచనలు, సలహాలు మొదలైన వాటిని కేంద్ర ప్రభుత్వానికి అందించే ఉద్దేశంతో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏబిఆర్ఎస్ ఎం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రొఫెసర్ సి వాణి, వాయిస్ ఆఫ్ తిరుపతి అకడమిషయన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి కాపాడండి

ప్రజాశక్తి-రేణిగుంట: సిఆర్ఎస్ వర్క్ షాప్‌లో సంవత్సరాల తరబడి పనిచేస్తున్న రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడంతో బుధవారం కార్మికులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి మునిరాజా మాట్లాడుతూ సిఆర్ఎస్‌లో డైనమిక్ ఎంటర్ప్రైజెస్ సంవత్సరాల తరబడి పని చేస్తున్నటువంటి కార్మికులను తొలగించడంతో అందరూ కార్మికులు విధులను బహిష్కరించాలని రైల్వే యాజమాన్యం కాంట్రాక్టర్ ఇద్దరు కార్మికుల అందరికీ ఉపాధి కల్పించాలని లేని పక్షాన పోరాటంలోకి దిగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

మఠం భవనాన్ని పరిరక్షించాలి
: సంపత్ నాయక్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): శ్రీ స్వామి హథీరాంజీ మఠం భవనాన్ని పరిరక్షిస్తూ భావి తరాలకు అందించాలని, అలానే దుర్వినియోగమైన మఠం ఆస్తులపై కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు సంపత్ నాయక్ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం తిరుపతి నగర పరిధిలోని గాంధీరోడ్డు మార్గంలో ఉన్న మఠం భవనాన్ని బంజారా సంఘం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా ప్రజలకు ఆరాధ్య దైవంగా చెప్పబడే శ్రీ స్వామి హథీరాం బావాజీ జ్ఞాపకాలను చెరిపేయడానికి కుట్రలు పనితే సహించబోమన్నారు. అలానే అర్జున్ దాస్ హాయంలో మఠంలో మఠాధిపతిగా ఆయన చేసిన అక్రమాలపై ప్రభుత్వం చర్యలు తీసుకునే విధంగా దేశవ్యాప్తంగా ఉన్న 16 కోట్ల మంది బంజారా సామాజికవర్గ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. తిరుపతిలో జరుగుతున్న తంతును సీఎం, డిప్యూటీ సీఎంలకు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో హథీరాంజీ మఠం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి శివానాయక్, శ్రీ స్వామి హథీరాంజీ మఠం అశోక్ రాథోడ్, హరిప్రసాద్ నాయక్, శివా నాయక్, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సిపాయి భరోసా

ప్రజాశక్తి-ఏర్పేడు: ఇటీవల ఎం.డి పుత్తూరు, మిట్ట ఇండ్లులో అవివాహితుడు డి.మహేష్ మృతి చెందారు. అతని కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పంతో బుధవారం ఎమ్మెల్సీ డా. సిపాయి సుబ్రహ్మణ్యం 60 రకాల నిత్యవసర వస్తువులు అందించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహనప్రియ, వైసీపీ మండల ఉపాధ్యక్షులు ముని కృష్ణారెడ్డి, ఎక్స్ ఎన్ పి టి సి మునిరత్నం రెడ్డి, బాలాజీ రెడ్డి, మునిశేఖర్ రెడ్డి, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు ఇవ్వాలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: వికలాంగుల పెన్షన్ రద్దు చేసిన వారందరికీ పునరుద్ధరించాలని సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. సిపిఐ ఆధ్వర్యంలో అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయాలని తిరుపతి కార్పొరేషన్ కమిషనర్‌కి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి బండి చలపతి, నగర కార్యవర్గ సభ్యులు ఎన్ డి రవి, పద్మనాభ రెడ్డి, జింక నాగరాజు, మహేంద్ర, రవి తదితరులు పాల్గొన్నారు.

లావణ్యకు డాక్టరేట్

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం హోమ్ సైన్స్ విభాగం పరిశోధక విద్యార్థి లావణ్యకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ విజయజ్యోతి పర్యవేక్షణలో " గర్భిణీ స్త్రీలలో హిమోగ్లోబిన్ స్థితిపై ఇనుము శోషణ కారకాలు ప్రభావాలు పిండం ఎరిత్రోపోయిసిస్ మరియు నవజాత శిశువు పై ప్రభావం అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించారు. ఇందుకుగాను డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేశారని తెలిపారు.

పుస్విత్ స్టీల్ కంపెనీలో కార్మికుడు మృతి

మృతుడు మహేష్ (ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి- ఏర్పేడు : మెకానిక్‌గా విధులు నిర్వహిస్తూ డ్యూటీలోనే ఓ కార్మికుడు మృతి చెందిన ఘటన ఏర్పేడు మండలంలోని మేర్లపాక పంచాయతీలోనున్న పుస్విత్ స్టీల్ కంపెనీలో చోటు చేసుకుంది. గ్రామస్తుల సమాచారం మేరకు, ఏర్పేడు మండలం, మేర్లపాక నివాసి మహేష్ (45) సమీపంలోనున్న పుస్విత్ స్టీల్ కర్మాగారంలో మెకానిక్‌గా పనిచేసే ఇతను బుధవారం బీ షిఫ్ట్ కి వెళ్లి పనిచేస్తుండగా ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయాడని కంపెనీ యాజమాన్యం తెలిపారు. వెంటనే రేణిగుంట సమీపంలోని అమర హాస్పిటల్‌కి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, పెళ్లీడుకొచ్చిన ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మహేష్ మృతితో ఆ కుటుంబం వీధిన పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కంపెనీ యాజమాన్యం వారిని నిలదీయగా ఎలాంటి సమాధానం ఇవ్వక సెక్యూరిటీతో బయట తోసేస్తున్నారని ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

మంగళగిరి నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ: తిరుపతి విమానాశ్రయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా బుధవారం ప్రారంభించారు. మంగళగిరి నుండి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించిన తరువాత మీడియాతో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ దాదాపు 50వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణకు సిద్ధంగా ఉందన్నారు. కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదం సాకారంలో భాగంగా రాష్ట్రవ్యాప్త గ్రిడ్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అమరావతి కేంద్రంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేసామని, తిరుపతి, విశాఖ, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురంలలో స్పోక్‌లను వర్చువల్‌గా ప్రారంభించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, యువత ప్రతిభకు ఇదో సరికొత్త వేదిక అన్నారు. ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు తగిన ప్రోత్సాహం ఇస్తూ, ఆవిష్కరణ ఆంధ్ర లక్ష్యాల సాధన దిశగా ముందడుగు వేస్తున్నామన్నారు. కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య అప్పారావు, జెసి శుభం బన్సల్, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువంశి, శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ పాల్గొన్నారు.

బోయకొండలో జరుగుతున్న అక్రమాలపై

సమగ్ర విచారణ చేపట్టాలి

కార్మికుల యూనియన్ గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు డిమాండ్

ప్రజాశక్తి- చౌడేపల్లి: శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానంలో జరుగుతున్న అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని బోయకొండ గంగమ్మ దేవస్థానం కార్మికుల యూనియన్ వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయకొండకు రోజురోజుకి భక్తుల సంఖ్య పెరగడంతోపాటు ఆదాయం పెరుగుతున్న నేపథ్యంలో అనేక అక్రమాలు జరుగుతున్నట్లు వెలుగులోకి వస్తున్నాయని ఈ అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మధ్య భక్తులకు ఇచ్చే టిక్కెట్లు అక్రమాలపై పాల్పడి ఆరుగురు పై కేసు పెట్టిన పరిస్థితి ఉందని, ఈ ఘటనపై విచారణ చేపట్టడానికి విచారణ అధికారిగా ఇదే దేవస్థానం సంబంధించిన వారిని నియమించారని, ఇప్పటికే ఈ దేవస్థానంలో ఉన్న వారికి ఒకరిపై ఒకరికి అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అలాంటిది అదే దేవస్థానంకు సంబంధించిన వారినే నియమిస్తే నిజానిజాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఉద్యోగులు కోర్టుకు వెళ్లడం చూస్తే వారికి సమన్వయం లేదని అర్థమవుతోందని, ఇలాంటి సందర్భంలో బయట నుండి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులకు నిబంధనల ప్రకారం వేతనాలు లేకుండా ఇబ్బందులు గురి చేస్తున్నారని, ఈఎస్ఐ, పీఎఫ్‌కు సంబంధించి ఇప్పటివరకు సరైన సమాచారం లేదని, అలాగే కార్మికులు కూడా పని భారం తగ్గించి వేతనాలు పెంచాలని కార్మిక చట్టాలు అమలు చేయాలని కోరారు.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
45 వ వార్షికోత్సవం
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే ప్రజాశక్తి ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు
మేర్లపాక లోకేష్,
మత్తేరిమిట్ట పంచాయితీ కార్యదర్శి,
వరదయ్యపాళ్యం మండలం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రవహించే పవిత్ర నదీ జలంలా ముందుకు సాగిపోతూ విలువైన సమాచారంతో ప్రజల చెంతకు మరింత చేరువవుతూ వార్తా ప్రపంచంలో తనదైన శైలిలో ముద్ర వేసుకుంటూ... 45వ నూతన వార్షికోత్సవంలోకి పున్నమి చంద్రుని వలే ప్రకాశిస్తూ... ప్రవేశిస్తున్న ప్రజాశక్తి దినపత్రిక కు హృదయపూర్వక శుభాకాంక్షలు
టి. నాగరాజు (ఎఫ్ ఎసి)
అసిస్టెంట్ ఇంజనీర్, పంచాయితీ రాజ్
వరదయ్యపాళ్యం.

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రమజీవుల పత్రిక, కార్మిక, కర్షక, ఉద్యోగుల అభిమాన పత్రిక ప్రజాశక్తి నిజాన్ని నిర్భయంగా రాస్తూ ... ప్రజల పక్షాన నిలిచి నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి, విలేకరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
పి. త్రివిక్రమ్ రావ్, ఇన్‌చార్జి,
యం.పి.డి.ఓ, సత్యవేడు (మం)
మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది - సత్యవేడు (మం)

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45 వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు మరియు సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
విజయ్ భాస్కర్, ఎపిఓ,
సత్యవేడు మండలం.

SRI D BABU JUNIOR COLLEGE
SRI C. DASS ARTS AND SCIENCE COLLEGE
(AFFILATED TO SV UNIVERSITY - TIRUPATI) SATHYAVEDU, TIRUPATI DIST - 517588
సత్యవేడు నియోజకవర్గంలోని అధిక ఉత్తీర్ణత సాధించడంలో నేటికీ మహారాజుగా వెలుగుతున్న ఏకైక విద్యాసంస్థ
COURSES OFFERED
BCA - (Bachelor of Computer Application)
BBA - (Bachelor of Business Administration)
B.Sc - (Mathematics)
B.Sc - (Computer Science)
B.Com - (Computers)
B.Com - (General)
BA - (Economics)
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
CELL : 9493572938, 9490274351
D. Parandham
Correspondent

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో అక్షరమే ఆయుధంగా ప్రగతి పథంలో పయనిస్తున్న దినపత్రిక ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా పాఠకులకు, సిబ్బందికి ఇవే మా శుభాకాంక్షలు
ప్రజాశక్తి - శ్రేయోభిలాషి
సత్యవేడు

ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని విలేకర్లకు, సిబ్బందికి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

యం. మురళి, సి.ఐ.
సత్యవేడు

ఓ. రామస్వామి, యస్.ఐ.
సత్యవేడు

రాజును కలిసిన రాగల

ప్రజాశక్తి - క్యాంపస్ : ముఖ్యమంత్రి కార్య క్రమాల సమన్వయ కర్తగా నూతనంగా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ రాజుని బుధవారం విజయవాడలో వారి స్వగృహంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ కలిసి శ్రీవారి ప్రసాదాలు ఇచ్చి సత్కరించారు. రాజుకి భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు రావాలని వారు ఆకాంక్షించారు.

పెన్షనర్ల సమస్యలు తీర్చండి

ప్రజాశక్తి - రేణిగుంట: సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాస్తవ్, గుంతకల్ డివిజన్ డివిజనల్ మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా, రేణిగుంట తిరుపతిలలో నిర్వహించిన తనిఖీలలో భాగంగా బుధవారం రేణిగుంట రైల్వే స్టేషన్లో, రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ బ్రాంచ్ తరపున జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాస్తవ్ ని సన్మానించారు. పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ గుంతకల్ డివిజనల్ ప్రెసిడెంట్ డాక్టర్ గుమ్మడి జయంత్ కుమార్, రేణిగుంట బ్రాంచ్ చైర్మన్ అసన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

టేబుళ్ల వితరణ

ప్రజాశక్తి - రేణిగుంట : మండలం పరిధిలోని, వెంకటాపురం పంచాయతీ, అన్నా స్వామి పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు బుధవారం తిరుపతి ఐడిబిఐ బ్యాంక్ తరపున రూ.70,000 విలువచేసే 13 టేబుళ్లను ఏజీఎం శ్యాంప్రసాద్, బ్రాంచ్ హెడ్ రమేష్, మేనేజర్ బి.వి శరత్ ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీజనల్ హెడ్ సాయి కృష్ణ ఆదేశాల మేరకు సిఎస్ఆర్ నిధులలో పాఠశాలకు తమ వంతు సహాయంగా ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభ రాణి,శశి కళ, ముని మనోహర్,యాగయ్య,నాగమ్మ, నాగరాజ తదితరులు పాల్గొన్నారు

మహిళా సంఘ సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి- ఏర్పేడు : మహిళా సంఘాల జనరల్ బాడీ సమావేశం ఏపిఎం ఎల్. హెచ్. ఆదినారాయణ ఆధ్వర్యంలో బండారుపల్లిలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా రెడ్డి వారి గురువారెడ్డి పాల్గొని మహిళా సంఘాల బలోపేతానికి చంద్రబాబు నాయకత్వం పునాది వేసిందని, ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సీసీలు, సంఘమిత్రలు, మహిళా సంఘాలు పాల్గొన్నాయి.

జీవన నైపుణ్యాలతోనే వ్యక్తిత్వ వికాసం

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హైమావతి ఎస్. పి డబ్ల్యూ జూనియర్ కళాశాల ఫైనల్ ఇయర్ చేదువుతున్న విద్యార్థినులకు "జీవన నైపుణ్యాలతోనే వ్యక్తిత్వ వికాసం"అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మా వతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం జీవన నైపుణ్యాలను విద్యార్థులు తమ జీవితంలో పెంపొందించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యయన కేంద్రం ప్రాజెక్ట్ అసిస్టెంట్స్ డాక్టర్ ఇంద్రాణి, ప్రీతి, లెక్చరర్ డాక్టర్ జయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశోధనా ప్రమాణాలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి -ఏర్పేడు : ఐఐటీలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ సహకారంతో ఫ్యాకల్టీ సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధనా పండితులు, విద్యార్థులలో ప్రామాణీకరణ పాత్ర, ప్రస్తుత ఎంటయా కింద అందుబాటులో ఉన్న సహకార అవకాశాల గురించి చర్చించడం జరిగింది. విద్యా సహకారం, పాఠ్య ప్రణాళిక ఏకీకరణ, ప్రమాణాల సూత్రీకరణపై ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించారు. ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్.సత్యనారాయణ ప్రమాణాల రోజువారీ ఔచిత్యాన్ని, తన సివిల్ ఇంజనీరింగ్ అధ్యయనాల సమయంలో భారతీయ ప్రమాణాలను ఉపయోగించడంలో తన వ్యక్తిగత అనుభవాన్ని వివరిస్తూ అధ్యాపకులు, విద్యార్థులు ప్రామాణీకరణ పర్యావరణ వ్యవస్థకు తోడ్పడాలని ప్రోత్సహించారు. కంప్యూటర్ సైన్స్ అసోసియేట్ ప్రొఫెసర్, బిఐఎస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీధర్ చిమలకొండ జాతీయ, ప్రపంచ స్థాయిలో ఉపయోగపడే ప్రమాణాలను, కృత్రిమ మేధస్సు, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలలో అవకాశాలను సృష్టించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ వ్యూహాత్మక చర్చలో బిఐఎస్ శాస్త్రవేత్త ఈ అండ్ డైరెక్టర్స్ చిన్మయ్ ద్వివేది, శ్రీమతి నేహా యాదవ్,శాస్త్రవేత్త డి అండ్ జాయింట్ డైరెక్టర్స్ ధరమ్‌సోత్ సంతోష్, కె. సాయి కౌశిక్, మచ్చా అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవంలో పాల్గొన్న ఫరీద్ బాబా



ప్రజాశక్తి - రేణిగుంట: పీర్-ఎ-కామిర్ హజ్రత్ షేక్ సయ్యద్ సర్వరుద్దీన్ షహీద్ ఔలాయా రహమతుల్లా అలై దర్గా ఉరుసు ఉత్సవంలో రేణిగుంటకు చెందిన ఎంఎ జబ్బార్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ షేక్ ఫరీద్ బాబా హాజరయ్యారు. తిరుపతి జిల్లా, రేణిగుంట మండలం, మామండూరు గ్రామం, కుక్కల దొడ్డి హబీబ్ నగర్, మధ్య ఉన్న ఈ దర్గాకు ఎంతో చరిత్ర, స్థల ప్రాశస్త్యం ఉంది. దర్గా ధర్మకర్త షేక్ అక్బర్ బాషా, మాజీ సర్పంచ్ షేక్ జహంగీర్ బాషా, కమిటీ సభ్యులు షేక్ చాన్ బాషా, షేక్ షాబుద్దీన్, గౌస్ మొద్దీన్, యస్, యం.డి. హనీఫ్, యస్.గౌస్ పిర్, యస్. బాబు సాహెబ్, బాష ముస్తాక్, షేక్ అమీర్ పర్యవేక్షణలో ఈ ఉరుసు ఉత్సవం అత్యంత వైభవంగా జరిగింది. భక్తులు కులమతాలకు అతీతంగా దర్గాకు వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. 300 సంవత్సరాలకు ముందు నుంచి ఈ దర్గా ప్రాచుర్యంలో ఉందని, దర్గా దర్శనానికి చిరుత పులి తో పాటు పెద్ద సర్పం కూడా వచ్చేవని ప్రతీతి. ఉరుసు సందర్భంగా దర్గాకు వచ్చే భక్తులకు నిర్వాహకులు భోజన వితరణ చేశారు. ఉరుసు నిర్వహణకు ఎవరి నుంచి కూడా ఎలాంటి సహాయాలు తీసుకోకుండా నిర్వాహకులే స్వయంగా సొంత నిధులను వెచ్చించడం గమనార్హం.

టీడీపీ కార్యకర్తకు ఎమ్మెల్యే పరామర్శ

ప్రజాశక్తి -కోట: కోట మండలం చెందోడు గ్రామం నందు ఇటీవలన స్వర్గస్తులైన టీడీపీ పార్టీ కార్యకర్త,బూత్ కన్వీనర్ ధనంజయ మాతృమూర్తి చిత్రపటానికి బుధవారం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కోట టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు పలగాటి భాస్కర్ రెడ్డి తిరుపతి పార్లమెంటు మైనారిటీ నాయకులు షేక్ జలీల్ అహ్మద్,తిరుపతి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి వాకా విజయ భాస్కర్ రెడ్డి, కోకర్ల మధు యాదవ్, బండెల రఘురామయ్య, మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి,ఎంపిటీసీ దారా సురేష్,చల్లా సురేష్, మాజీ ఎంపిటీసీ బాలసుబ్రమణ్యం పల్లె మల్లు, వెంకట కృష్ణారెడ్డి, పల్లెమల్లు రఘునాథ్ రెడ్డి, పుచ్చులపల్లి సుధాకర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు ఉన్నారు.

63వ రోజు నిరసన దీక్షలు

ప్రజాశక్తి - వెంకటగిరి టౌన్: రామారావుని బదిలీ చేయాలని అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు బుధవారం నాటికి 63వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ రామారావుపై చర్యలు తీసుకునే వరకు సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెంచలయ్య, సుబ్రహ్మణ్యం, సుబ్బయ్య, కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు.

వినాయక ప్రతిమ ప్రతిష్ఠకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: వినాయక చవితిని పురస్కరించుకొని వీధుల్లో వినాయక ప్రతిమ ఏర్పాటుకు పోలీసు శాఖ నుండి అనుమతులు తప్పనిసరి అని బుచ్చినాయుడు కండ్రిగ ఎస్సై విశ్వనాథ నాయుడు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు వినాయక ప్రతిమ ఏర్పాటుకు నిర్వాహకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంటే పోలీస్ శాఖ పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తుందని వివరించారు. ఉత్సవాల్లో డీజే మ్యూజిక్ లేకుండా పండుగను సంతోషంగా జరుపుకోవాలని, పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రాబోవు చవితికి.. పల్లెల్లో పోలీస్ అవగాహన

ప్రజాశక్తి -ఏర్పేడు: రాబోయే వినాయక చవితి సందర్భంగా, పోలీసులు గ్రామాల్లో మైక్ సెట్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా, విగ్రహాల ప్రతిష్ఠ, మండపాల ఏర్పాటుకు అనుమతి తీసుకునే విధానం, విగ్రహ ప్రతిష్ఠ నుండి నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు నియమాల గురించి ఏర్పేడు మండల వ్యాప్తంగా గ్రామాలలోని ప్రజలకు మైక్ సెట్ ద్వారా వివరిస్తున్నారు. ముందస్తుగా గణేష్ ఉత్సవ్. నెట్ వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాల్సిందిగా సిఐ బి. శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

ప్రపంచ దోమల దినోత్సవం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మురళీధర్ రెడ్డి, ఉదయ్ కుమార్‌లు మాట్లాడుతూ మలేరియా జ్వరాలు ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తాయని కనుక్కున్న రోజును పురస్కరించుకుని దోమల దినోత్సవం జరుపుతారని తెలిపారు. దోమ కాటుతో వచ్చే వ్యాధులను వివరించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు.

ఎన్‌సిసి యూనిట్ల పరిశీలన

ప్రజాశక్తి - క్యాంపస్ : నేషనల్ క్యాడెట్ కార్ప్స్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమోడోర్ నర్సింగ్ సైలాని, ఎన్‌సిసి తిరుపతి గ్రూప్ ప్రధాన కార్యాలయం, ఎన్‌సిసి యూనిట్లను బుధవారం సందర్శించారు. ఎయిర్ కమోడోర్ సైలానీని తిరుపతి గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దహియా స్వాగతించారు. గ్రూప్ ప్రధాన కార్యాలయం, యూనిట్ల అధికారులు, సైనికులు, పౌర సిబ్బందితో ఆయన సంభాషించారు. ఈ సందర్శన కార్ప్స్ యొక్క అత్యున్నత ఆదర్శాలను నిలబెట్టడానికి ఎన్‌సిసి తిరుపతి గ్రూప్ అధికారులు, సిబ్బంది మరియు క్యాడెట్లలో కొత్త శక్తి మరియు నిబద్ధతను నింపింది. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారులు, క్యాడెట్లు పాల్గొన్నారు.